# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

గురువారం 31, జూలై 2025 16 పేజీలు




## అభివృద్ధి పనుల భూ సేకరణ వేగవంతం చేయాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

16వ పేజీలో...

# రామయ్య భూముల వివాద పాపం.. కాంగ్రెస్‌దే



- -రామాయణ సర్క్యూట్‌లో భద్రాచలం పెట్టేందుకు కృషి చేస్తా
- -రామయ్య క్రతువుల్లో గత ప్రభుత్వాలు క్రమం తప్పాయి
- -హిందూ దేవాలయాలపై దాడులు బాధాకరం
- -రాష్ట్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు భయంతో నోరుమెదపడం లేదు
- -దేవాలయాల భూములు దేవుడికి చెందేలా నా వంతు పాత్ర పోషిస్తా

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు

**భద్రాచలం, ప్రభాతవార్త :** రామయ్య భూముల వివాద పాపం కాంగ్రెస్‌దేనని భారతీయ జనతా పార్టీ నూతన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు అన్నారు. బుధవారం అధ్యక్షుడి హోదాలో మొదటి సారి భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న రామచంద్రరావుకు దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం పాత్రికేయులతో రామచంద్రరావు మాట్లాడుతూ ... నాడు రాష్ట్ర విభజనలో ఏ మాత్రం అవగాహన లేకుండా

2 లో..





2 లో..

# అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు అందజేస్తాం

- ఇది పేదల దీవెనల ఇందిరమ్మ ప్రభుత్వం
- రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**నేలకొండపల్లి, జూలై 30 ప్రభాతవార్త :** పేదల దీవెనలతో ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం తమదని, అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ నందు వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయన మొక్కను నాటి నీళ్లు పోశారు. ఆ తర్వాత స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు నందు లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు.



# ఆయిల్‌ఫెడ్ విద్యుత్ చౌర్యం

## రూ 35 లక్షలు జరిమానా విధించిన విజిలెన్స్



2వ పేజీలో...

**సత్తుపల్లి జులై 30 ప్రభాతవార్త** సత్తుపల్లి మండలం రేగళ్లపాడు గ్రామంలో ప్రభుత్వ రంగ సంస్థ ఆయిల్ పేడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పామాయిల్ నర్సరీలో విద్యుత్ శాఖకు కట్టవలసిన నెలవారీ బిల్లులు గత రెండేళ్ల నుంచి కట్టకుండా ఉండటంతో విద్యుత్తు విజిలెన్స్ శాఖ ఆకస్మికంగా నర్సరీ పై తనిఖీ చేసి రూ 35

## ప్రేమ జంటపై బ్లాక్ మెయిలింగ్

- -లాడ్జీలో ఏకాంతంగా గడుపుతుండగా వీడియో చిత్రీకరణ
- -బ్లాక్‌మెయిల్ చేసి రూ.60వేలు దండుకున్న వైనం
- -అదనంగా అడుగుతుండడంతో పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

2లో...




## ఆయిల్ పేడ్ విద్యుత్ చౌర్యం...

(మొదటి పేజీ తరువాయి..)

లక్షల రూపాయల జరిమానా విధించి కేసు నమోదు చేసినట్లు ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని రేగళ్ల పాడు గ్రామంలో ఆయిల్ పెడ్ ఆధ్వర్యంలో దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో పామాయిల్ నర్సరీ మొక్కలు పెంచుతున్నారు, నర్సరీలో 7 బోర్లు వేసి 7 విద్యుత్ మోటార్లను కనెక్షన్ ఇచ్చి మొక్కల కోసం నీరు అందిస్తున్నారు. వాస్తవంగా ఇక్కడ ప్రతి నెల ఒక విద్యుత్తు మోటారు కనెక్షన్ కి మాత్రమే నెలవారి బిల్లు చెల్లిస్తున్నారని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు, మిగతా 6 విద్యుత్ మోటార్లో కనెక్షన్ కి బిల్లులు చెల్లించలేదని వారు పేర్కొంటున్నారు. ఈ విధంగా ఆయిల్ ఫెడ్ వారు విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతూ గత రెండేళ్ల నుంచి దొంగ కరెంటు వాడుతున్నారని విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదులు అందడంతో ఖమ్మం విద్యుత్ విజిలెన్స్ శాఖ డిఈఈ వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో గత వారం రోజులు క్రితం నర్సరీని ఆకస్మికంగా తనిఖీ చేసి దొంగతనంగా 6 విద్యుత్ మోటార్ కనెక్షన్ల ద్వారా విద్యుత్తు వాడుతున్నారని గుర్తించి ఆయిల్ పేడ్ శాఖపై రూ35 లక్షల రూపాయలు జరిమానా విధించి కేసు నమోదు చేసినట్లు సత్తుపల్లి విద్యుత్ శాఖ ఏడిఈ ప్రసాద్ బాబు బుధవారం ప్రభాతవార్తకు చెప్పారు. ఈ రేగళ్ల పాడు నర్సరీ పై ఇటీవల ఆఫ్ టైప్ మొక్కలు గురించిపెద్ద ఎత్తున విమర్శలు రావడం పత్రికలో సైతం వార్తలు ప్రచురించడం రాష్ట్రవ్యాప్తంగా ఈ నర్సరీ పై వివాదం నెలకొంది. మరలా తాజాగా ఆయిల్ పేడ్ విద్యుత్ చౌర్యానికి పాల్పడిందని విద్యుత్ విజిలెన్స్ శాఖ కేసు నమోదు చేసి 35 లక్షల రూపాయలు జరిమానా విధించటంతోమరలా ఆ నర్సరీ వివాదంలో చిక్కుకుంది.

## రామయ్య భూముల వివాద పాపం కాంగ్రెస్‌దే

(మొదటి పేజీ తరువాయి..)

భద్రాద్రి రామయ్యను దృష్టిలో పెట్టుకోకుండా కేవలం భద్రాచలాన్ని వదిలేసి మిగతా భాగమంతా ఆంధ్రాలో కలిపారని, ఆ సమయంలో టీఆర్ఎస్ పార్టీ కూడా నూతన రాష్ట్రం ఆవిర్భవిస్తుందన్న ఆలోచనతో ఈ అంశాన్ని పసిగట్టలేకపోయారని, దీంతో రాముడు తెలంగాణలో, భూములు ఆంధ్రలో ఉండల్సిన దుస్థితి వచ్చిందని, ఈ క్రమంలో భూములు ఆక్రమణలకు గురి అవ్వడం, ఆపడానికి వెళ్ళి దేవస్థాన అధికారులపై దాడులు చేయడం బాధాకరమన్నారు. ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వానికి నివేదించానని తెలిపారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సాంస్కృతిక శాఖ మంత్రిగా భద్రాచలం అభివృద్ధికి రూ.98కోట్లు మంజూరు చేశారని, అందులో రూ.48కోట్లు విడుదల అయ్యాయని అన్నారు. భద్రాచలం ఆలయాన్ని ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రామాయణ సర్క్యూట్‌లో భద్రాచలంకు కూడా స్థానం కల్పించేందుకు నా వంతు పాత్ర పోషిస్తా న్నారు. గత రాష్ట్ర ప్రభుత్వాలు రామయ్య క్రతువులు అయిన శ్రీరామనవమి వంటి మహోత్సవాలల్లో క్రమం తప్పారని, దీనిని ఖండిస్తున్నామన్నారు. ఇటీవల హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని, హైదరాబాద్‌లో పెద్దమ్మతల్లి, ముత్యాలమ్మ తల్లి దేవాలయాలపై దాడులు జరిగితే రాష్ట్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయానికి భయపడి నోరు మెదపడం లేదని ఇది మంచి పద్ధతి కాదని వ్యాఖ్యానించారు. భద్రాచలం రామయ్య భూములు ఎక్కడున్నా సర్వాధికారాలు దేవస్థానానికే చెందుతాయని, అటువంటి భూముల్లో అన్యమతస్తులు దూరడం, కొందరు ఆక్రమించి వాణిజ్య పంటలు వేయడం వంటివి చేయడం సరికాదని అన్నారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వానికి విన్నవిస్తానని, ఈ విషయంలో ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చొరవ చూపాలన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీ సీతారాంనాయక్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మరావు, సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, సతీష్, ముత్యాల శ్రీనివాస్, ఆవుల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు అందజేస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

అలాగే, చెరువుమాదారం, బోదులబండ గ్రామాలలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి, మంద్రాజుపల్లి గ్రామం నందు పీఆర్ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఆ ప్రభుత్వ తప్పిదాల వల్ల కోట్లాది పేదలు ఇబ్బందులు పడ్డారని ఆయన విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల మందిని కొత్తగా పాత కార్డుల్లో చేర్చామని ఆయన చెప్పారు. ఉగాది నుంచి పేదలకు సన్నబియ్యం పంపిణీ ప్రారంభించి, మూడు నెలలకు గాను ఒకేసారి ఇచ్చామని ఆయన గుర్తు చేశారు. గతం ప్రభుత్వం రైతులకు వరి వేస్తే ఉరి అని చెప్పిందని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తోందని ఆయన చెప్పారు. పది నెలల్లో 21 వేల కోట్ల రుణమాఫీ జరిపినట్లు ఆయన చెప్పారు. మహిళల సంక్షేమం పై దృష్టి సారించామని, ఉచిత బస్సు ప్రయాణానికి 5 వేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించడం లేదని ఆయన చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని, మూడు విడతల్లో పేద కుటుంబాలకు ఇళ్లు అందజేయనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. ప్రతి అర్హుడికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని, పేదల ఇంటి పెద్ద కొడుకులా నేను మీతో ఉంటానని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎం యర్రయ్య, ఆర్ఐలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదనరావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మావిడి వెంకన్న, జెరిపోతుల సత్యనారాయణ, మేళ్లచెరువు నాగేశ్వరరావు, బచ్చలకూరి నాగరాజు, కొత్తపల్లి సుబ్బారావు, జెరిపోతుల అంజని, కడియాల శ్రీనివాసరావు, రావెళ్ళ కృష్ణారావు, గుండా బ్రహ్మం, వాసంశెట్టి వెంకటేష్, కడియాల నరేష్, వేగినాటి లక్ష్మీ నరసయ్య, కొమ్మూరి నరేష్, కనమర్లపూడి రమేష్, ఐతనబోయిన శ్రీనివాసరావు, సామల కోటేశ్వరరావు, మీసా ముత్తయ్య, మీసా నాగేశ్వరరావు, అనంతు కాశయ్య, కట్టెకోల నాగేశ్వరావు, ఆరెకట్ల గురవయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ జంటపై బ్లాక్‌మెయిలింగ్

(మొదటి పేజీ తరువాయి..)

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

ఓ ప్రేమ జంటను ఒక వ్యక్తి బ్లాక్‌మెయిల్ చేస్తూ రూ.60వేలు దండుకున్న ఘటన చోటుచేసుకుంది. అదనంగా మరిన్ని డబ్బులు డిమాండ్ చేయడంతో సదరు ప్రేమజంట పోలీసులను ఆశ్రయించగా ఈ ఉదాంతం వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే ... పట్టణంలోని రామాలయం రోడ్డులో గల రఘురామ్ లాడ్జిలో ఓ ప్రేమ జంట ఇటీవల రూంను అద్దెకు తీసుకుని ఏకాంతంగా గడుపుతున్న సమయంలో ఒక వ్యక్తి వీడియోను చిత్రీకరించాడు. అనంతరం సదరు ప్రేమ జంటకు ఆ వీడియోను చూపించి బ్లాక్‌మెయిల్‌కు తెరలేపాడు. బెంబేలెత్తిన ప్రేమజంట బేరసారాలకు రాగా రూ.20వేల చొప్పున మూడు సార్లు మొత్తం రూ.60వేలు ముట్టచెప్పారు. మరలా అదనంగా డబ్బులు ఇవ్వాలని బెదిరిస్తుండడంతో ఏమీ పాలుపోని సదరు ప్రేమజంట పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న బ్లాక్‌మెయిల్ చేసిన వ్యక్తి ఉడాయించాడు. దీంతో పోలీసులు బీఎన్ఎస్ 66 సెక్షన్ కింద కేసు నమోదు చేసి విచారణ ముమ్మరం చేశారు. లాడ్జిలోని రూమ్‌లో ఎవరికి తెలియకుండా వీడియో తీయడానికి అనువైన ప్రదేశం ఎలా సృష్టించాడు..? దీనికి ఎవరి సహకారం ఉంది ..? వీడియో తీసిన వ్యక్తి లాడ్జి యజమాన్యానికి చెందిన వాడా ..? లేదా ప్రేమజంటను ఫాలో అయ్యి ప్లాన్ ప్రకారం వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేశాడా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. కాగా ఈ విషయంలో పట్టణ వ్యాప్తంగా దావాలంగా వ్యాపించడంతో కావాలని కొందరు లాడ్జి నిర్వాహకులే ఇటువంటి దురాఘతాలకు పాల్పడుతున్నారని, వారికి లాడ్జి నుంచి డబ్బులు సరిపోక కావాలనే ఇలా ప్రేమ జంటలకు, అసాంఘిక కార్యకలాపాలకు అద్దెకు ఇస్తూ, మరలా వీడియోలు తీయించి బ్లాక్ మెయిల్‌కు తెర లేపుతున్నారని మండిపడుతున్నారు. పట్టణ వ్యాప్తంగా ఉన్న లాడ్జిలను పోలీసులు, నిఘా వర్గాలు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి వీరి ఆట కట్టించాలని డిమాండ్ చేస్తున్నారు.

# జగన్నాధపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్


**పాల్వంచ, జూలై 30 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని జగన్నాధపురం గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలు ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ గదులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో విధుల్లో ఉన్న మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర సిబ్బంది హాజరును పరిశీలించి, విధి నిర్వహణ పట్ల అలసత్వం ప్రదర్శించకుండా ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులను పర్యవేక్షిస్తూ, వారికి అందుబాటులో ఉన్న మందుల గురించి తెలుసుకున్నారు. రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? మందులు ఇస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది అని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల్లో నిబద్ధత చూపాలని ఆదేశించారు. అన్ని రకాల అవసరమైన మందులు, వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా స్టాక్ పూర్తయ్యేలోపే ముందుగానే ఇండెంట్ చేసి తెప్పించుకోవాలని సూచించారు. ఎక్స్‌పైర్ అయ్యే ఔషధాలపై అప్రమత్తంగా ఉండాలని, అవి ఆసుపత్రిలో నిల్వ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, వైరల్ ఫీవర్ల చికిత్సకు అవసరమైన మందులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. గర్భిణీల వివరాలు నిబంధనల ప్రకారం ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డాక్టర్ రాజు, సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు ఆన్ లైన్

**అశ్వాపురం(ప్రభాతవార్త)**




ఈ నెల 24న వార్త దినపత్రిక అధికారులూ .. కరుణించరూ.. అనే శీర్షికన అశ్వాపురం మండలం వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇల్లుల లబ్ధిదారుల ఆవేదనను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఆరోజు హౌసింగ్ ఏఈ ప్రభాతవార్తకు ఇచ్చిన మాట ప్రకారం ఈ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరియు కలెక్టర్ గారికి దృష్టికి తీసుకెళ్లి ఆన్లైన్లో ఉన్న వెంకటాపురంను ఆన్లైన్ చేపించడం అనంతరం త్వరితగతిన సమస్యకు పరిష్కారం చూపి,ఆఫ్ లైన్ ఉన్న వెంకటాపురం ను ఆన్లైన్లో ఈరోజు అప్లోడ్ చేయడం జరిగింది. ఇట్టి దానికి ఇందిరమ్మ కమిటీ చైర్మన్ వెంకటాపురం మాజీ ఉపసర్పంచ్ ఎస్.కె అంకుష్ అలీ, మరియు లబ్ధిదారులు ప్రభాతవార్తకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈరోజు జరిగిన లబ్ధిదారుల ఆన్లైన్ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు, కార్యదర్శి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# పేదరవనరగలకు ఎర్రజెండానే అండా...

**- నిబద్ధతతో పనిచేసేది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలే**

**- సేవల ఫలితంగానే సీపీఐకి జనాధరణ**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

**- 30 మంది సీపీఐలో చేరికలు**



**కొత్తగూడెం, జూలై 30 - ప్రభాతవార్త:**

పేదవర్గాలకు ఎర్ర జెండానే భరోసా అని, వారికి ఏ కష్టమొచ్చినా ఆదుకునేది సిపిఐనేనని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని గాజులరాజం బస్తి, లక్ష్మీదేవిపల్లికి చెందిన 30 మంది యువకులు బుధవారం సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. దీటి రాజా శ్రీనివాస్, మోదెం మోహన్ రావు, ఎండి అబ్దుల్ రహమాన్, హేమంత్ తదితరుల నాయకత్వంలో పార్టీలో చేరిన యువకులకు ఎర్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసేది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలేనన్నారు. ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని కృషితో నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా సాగుతోందని, ప్రజలకు కావాల్సిన మౌలిక అవసరాలను గుర్తించి పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, పట్టణ నాయకులు ఎండి యూసుఫ్, భోయిన విజయ్ కుమార్, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, బత్తుల సురేష్, గద్దం ప్రభాకర్, గద్దం సతీష్ బాబు, పల్నాటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అప్రంటిషిప్ చేసేందుకు ధరఖాస్తుల ఆహ్వానం

**- ఏరియా జీఎం శాలెంరాజు**



**రుద్రంపూర్, జూలై 30 - ప్రభాతవార్త:**

సింగరేణి యాజమాన్యం విడుదల చేసిన సర్క్యూలర్‌లో గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్, డిప్లమా విద్యను గత ఐదు సంవత్సరాల్లో 2021 నుంచి 2025లో పూర్తి చేసిన విద్యార్థులు సింగరేణిలో అప్రంటిషిప్ చేసేందుకు సంస్థ ధరఖాస్తులను ఆహ్వానిస్తుందని ఏరియా జీఎం శాలెంరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ 225, నాన్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ 200, డిప్లమా హోల్డర్స్ 100 మందికి అవకాశం ఉందని చెప్పారు. ఈ నెల 25 నుంచి ఆగస్టు 8వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని అన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి, నడిచే మొక్క కావాలి...

**- రామవరం టూ టౌన్ సి.ఐ ప్రతాప్, సి పి ఐ కార్యదర్శి సాబిర్ పాషా.**



**రుద్రంపూర్, జూలై 30 - ప్రభాతవార్త:**

పిల్లలకు చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యత కూడా బోధిస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షణ బాధ్యత అప్పగించినా జమాతే ఇస్లామి హింద్ సంస్థ సభ్యులకు కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ డి.ప్రతాప్ అభినందనలు తెలిపారు. బుధవారం కొత్తగూడెం కార్పోరేషన్ 12 వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా, ఇది జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో నడిచే చిన్న పిల్లలు సంస్థ. ఈ సంస్థ 6 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించడానికి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది దైవభీతి ఆధారా సత్ సమాజ నిర్మాణానికి కృషి చేస్తుంది దేశంలో పట్ల అంకితభావం, సమాజం లో మంచి అలవాట్లు పెంచే కార్యక్రమంలు చేపడుతుంది. అందులో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా భారత్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి సాబిర్ పాషా, టూ టౌన్ సిఐ ప్రతాప్ మాట్లాడుతూ.....చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా దేశ వ్యాప్తంగా చేపట్టిన మిషన్ ప్లాంటేషన్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు.కేవలం మొక్కలు నాటకమే కాదు దేశం పట్ల ప్రేమ కూడా పెంపొందించే పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రుద్రం పూర్ ,రామవరం జమాతే ఇస్లామి శాఖా ఆధ్వర్యంలో (సి ఐ. ఓ.) స్థానిక సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరంలోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్‌లో. పిల్లలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జమాత్ అధ్యక్షుడు మాజిద్ రబ్బానీ, సభ్యులు అబ్దుల్ బాసిత్, షమీం, అజ్మత్, పర్వీన్ సుల్తానా, ఇర్ఫాన్, జావిద్, సుధాకర్ పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు...

**రుద్రంపూర్, జూలై 30 - ప్రభాతవార్త:**



రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ రుద్రంపూర్ వారి సౌజన్యంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 15వ తేదీన శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ ఖమ్మం, యశోద హాస్పిటల్ హైదరాబాద్ మెగా ఉచిత వైద్య శిబిరము నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్‌లో 200 లకు పైగా పేదవారు ఉచిత సేవలను పొందారు. దానిలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకోన్న వారిలో ఏడుగురికి ఉచిత కంటి ఆపరేషన్ చేయించడం గర్వించదగ్గ విషయం. బుధవారం కంటి ఆపరేషన్ పొందిన పేదవారు బుదరావుపేట బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ ఆవరణలో స్కూల్ యాజమాన్యానికి, రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# కోరం పూర్తి కాకపోవడంతో పీసా గ్రామసభ వాయిదా



**చంద్రుగొండ ప్రభాతవార్త :**

వైన్ షాప్ల ఏర్పాటు కోసం ఏర్పాటు చేసిన పీసా గ్రామసభ నిరవధిక వాయిదా పడింది. బుధవారం చంద్రుగొండ గ్రామపంచాయతీ ఆవరణలో పీసా గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ పీసా గ్రామసభ ముఖ్య ఉద్దేశం చంద్రుగొండ మండల కేంద్రంలో రెండు వైన్ షాపుల ఏర్పాటు కోసం ఐటీడీఏ పిఒ రాహుల్ ఆదేశాల మేరకు పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో బయ్యారపు అశోక్ ప్రత్యేక పీసా గ్రామ సభను ఏర్పాటు చేశారు. కానీ గ్రామసభకు కావాల్సిన సభ్యులు లేకపోవడంతో గ్రామసభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామపంచాయతీ ఉన్న సభ్యుల ఆధారంగా వన్ బై థర్డ్ కింద 300 మంది సభ్యులు గ్రామసభలో పాల్గొనాలి. అందులో 150 మంది ఎస్టీలు కాగా అందులో 75 మంది మహిళలు ఉండాలి కానీ 100 మందికి మించి సభ్యులు రాకపోవడంతో సభను వాయిదా వేసినట్లు తెలిపారు. అయితే సభ ప్రారంభమైనప్పుడు గ్రామంలో రెండు వైన్ షాపుల్లో ఒకటి అయ్యన్నపాలెం, రెండవది చంద్రుగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసేలా తీర్మానం రాయాలని వచ్చిన సభ్యులు ప్రత్యేక అధికారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఖాన్, పంచాయతీ కార్యదర్శి జి రాజేందర్, మాజీ జెడ్పిటిసిలు కొనగండ్ల వెంకటరెడ్డి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, దారా వెంకటేశ్వరరావు, సారెపల్లి శేఖర్, పెద్దిని వేణు, వారాది సత్యనారాయణ, బోగి కృష్ణయ్య, సూర వెంకటేశ్వర్లు, ఇమ్రాన్, బుంగ శ్రీను, చిన్నంశెట్టి మహేష్, బదుగు శంకర్, పుల్లయ్య, చాపలమడుగు లక్ష్మణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# కారు, బైక్ ఢీ

**- ఇరువురికి తీవ్రగాయాలు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల పరిధిలోని భద్రాచలం - చర్ల ప్రధాన రహదారి కాల్వా రేగుబల్లి గ్రామసమీపంలో బుధవారం సాయంత్రం కారు, ద్విచక్రవాహనం ఢీ కొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. భద్రాచలం వైపు నుంచి లక్ష్మీనగరం వస్తున్న కారు ఎదురుగా వస్తున్న బైక్‌ను ప్రమాదవశాత్తు ఢీ కొట్టడంతో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న కొర్సా రామకృష్ణకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. రామకృష్ణ తలకు తీవ్రగాయాలు అయ్యాయి. చెయ్యి విరిగింది. అలాగే కారు డ్రైవర్‌కు కూడా తీవ్ర గాయాలు అవ్వడంతో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం భద్రాచలం తరలించారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్...

**- వారి నుంచి బంగారం, వెండి, రూ 9400 నగదు స్వాధీనం...**



**సత్తుపల్లి జులై 30 ప్రభాతవార్త :**

దొంగతనాలకు పాల్పడుతున్న సత్తుపల్లి పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు పోలీసులకు చిక్కారు. కల్లూరు ఏసిపి ఏ రఘు ఆదేశాలు మేరకు సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఎస్సై ఎన్ వీరేందర్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు పోలీసులు చూసి పరార్ అవుతుండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారు చేసిన దొంగతనాలు వివరించారు. సీఐ తుమ్మలపల్లి శ్రీహరి బుధవారం తెలిపిన వివరాలు ప్రకారంసత్తుపల్లి గ్రామ శివారు వేంసూర్ రోడ్డు మెట్ట ఆంజనేయ స్వామి గుడి దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా సత్తుపల్లికి చెంది నకందుకూరిసోమాచారి, మారోజు సూర్య ప్రకాష్, కందుకూరి రత్నగిరి అదుపులోకి తీసుకొని విచారించగా వీరు వద్ద నుండి 21.5 గ్రాముల బంగారపు ముద్ద,200 గ్రాముల వెండి వస్తువులు,రెండు సెల్ ఫోన్స్, నగదు9400/రూ// లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి కోర్టుకి రిమాండ్ కి పంపినట్లు సిఐ శ్రీహరి తెలిపారు. దొంగల్ని పట్టుకున్నందుకు సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ని, ఎస్ ఐ ఎన్ .వీరేందర్ ని సిబ్బందిని ఏసిపి ఏ రఘు అభినందించినారు.

# టిన్నర్ ఆయిల్‌కు అడ్డాగా తల్లాడ

**తల్లాడ, జులై 30, ప్రభాతవార్త :**

టిన్నర్ ఆయిల్‌కు అడ్డాగా తల్లాడ కేంద్ర బిందువైంది. గత పది సంవత్సరాలకు పైగా అంబేద్కర్ నగర్ సమీపంలో అడ్డాగా చేసుకుని తల్లాడలోని రెండు మూడు కేంద్రాల్లో ట్యాంకర్ల ద్వారా ఆయిల్‌ను ప్లాస్టిక్ డబ్బాల్లోకి దిగుమతి చేసుకుని విచ్చలవిడిగా వ్యాపారాలు చేసుకుంటుండగా ఇటీవల తల్లాడ ఎస్సై ఎన్. వెంకట కృష్ణ ఆధ్వర్యంలో ఆయిల్ డబ్బాలను స్వాధీనం చేసుకున్నారు. తాజాగా 2000 లీటర్ల ఆయిల్‌ను స్వాధీనం చేసుకుని నిర్వాహకుడు మనోజ్ కుమార్ శర్మపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. వీటి విలువ సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఎస్సై వెంకటేష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి- యుఎస్పిసి



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

సమస్యలతో సతమతమవుతున్న ఉపాధ్యాయులు తమ విధినిర్వహణలను సమర్థవంతంగా నిర్వర్తించలేకపోతున్నారని, విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు సంపూర్ణంగా పరిష్కరించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 25 నిధులు కేటాయించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిసి) రాష్ట్ర నాయకులు బి.రాజు, జిల్లా నాయకులు ఎస్.విజయకుమార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) చేపట్టిన ఉద్యమ కార్యచరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 5న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు చేపట్టిన ధర్నాను విజయవంతం చేయడానికి సన్నాహక సమావేశాన్ని టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించబడిన సందర్భంగా వారు మాట్లాడుతూ..... తాము అధికారంలోకి వస్తే ప్రజాపాలన అందిస్తామని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని నినాదాలతో పాటుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సమస్యలపై తమ ఎన్నికల మేనిఫెస్టోలో అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 19 నెలలు గడచినప్పటికి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ముఖ్యమైన అనేక సమస్యలను పరిష్కరించడంలో మాత్రం తీవ్ర జాప్యాన్ని ప్రదర్శిస్తూ మీనమేషాలు లెక్కిస్తున్నదని అన్నారు.రాష్ట్రంలోని 206 సంఘాలతో ఏర్పడిన తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) ఉద్యమ కార్యాచరణ ప్రకటించగానే మంత్రుల, అధికారుల కమిటీలను వేయడం, చర్చల పేరుతో కాలం గడపడం, ప్రతినెలా పెండింగ్ బిల్లుల చెల్లింపులకు 700 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పడం లాంటి ప్రభుత్వ విధానాల వలన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పోరాట కార్యాచరణను ప్రకటించిందని వారన్నారు. రెండో దశ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో గల కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించి కలెక్టర్లకు వినతి పత్రాన్ని సమర్పించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రామాచారి, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి.ప్రకాష్ రావు, టీఎస్ యుటిఎఫ్ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు టిపిటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.రామచంద్, టీఎస్ యుటిఎఫ్ టిపిటిఎఫ్ వివిధ మండలాల బాధ్యులు కె.సైదులు ఆర్. భాష్య, బి.రఘునందన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం రేగుబల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన దివ్యాంగుడు పద్మారావు కుటుంబానికి యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్ధి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి బుధవారం ఆర్థిక సహాయం అందించారు. రేగుబల్లి గ్రామంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.3వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందించారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి సుధారాణి, జెట్టి వెంకటరామరాజు, రాయపూడి ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

**-బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానెం రామకృష్ణ**

చర్ల, ప్రభాతవార్త :

అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానెం రామకృష్ణ ఆరోపించారు. బుధవారం చర్ల మండలంలోని కుదునూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేకపోతున్నారని, రైతు రుణమాఫీ రూ.2 లక్షలుచాలా మందికి కాలేదని, రైతు బంధు పూర్తిగా లేదని, రైతు కుటుంబంలో పెద్ద చనిపోతే ఆ కుటుంబం వీధిన పడకుండా కెసిఆర్ రైతు భీమా ఏర్పాటు చేసారని, అది ఇప్పుడు మర్చిపోయరని మండిపడ్డారు. మహిళలకు కళ్యాణ్ లక్ష్మి ద్వారా తులం బంగారం ఇస్తామని చెప్పి మరిచారని, గ్యాస్ రూ.500లకే ఇస్తామని, ప్రతి



కుటుంబంలో మహిళలకు రూ.2500 ఇస్తామని,స్కూటిలు ఇస్తానని మరిచారన్నారు. ఈ విధంగా మహిళలను సైతం మోసం చేశారని, ఆసరా పెన్షన్ వారికి రూ.4వేలు,దివ్యాంగులకు, రూ.6,000 అని ఎన్నికలో చెప్పి మోసగించారన్నారు. ఈ విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలవారిని మోసం చేసిందని, కావున స్థానిక ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని మన పార్టీ ఎంపీటీసీ,జడ్పీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విన్నవించారు. మీకు ఏ సమస్య ఉన్న బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు, కో.కన్వీనర్ ఐనవోలు పవన్, మాజీ ఎంపీటీసీ నాగేశ్వరరావు, యూత్ వైస్ ప్రెసిడెంట్ యన్నమూరి సృజన కుమార్, కుదునూరు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెల్లం వెంకట్రావును సస్పెండ్ చేయాలి

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపాడు మండల సేవలాల్ సేన అధ్యక్షులు గుగులోతు రాంబాబు నాయక్, బూర్గంపాడు మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా సురేష్ నాయక్‌లు సారపాకలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు అందరికీ సమానంగా చూడాల్సిన బాధ్యత కలిగిన వ్యక్తి ,కులాల మధ్యన తగువు పెట్టడం, రాజ్యాంగ విరుద్ధమని, అతనిని తక్షణమే శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ తెలంగాణ ప్రాంతంలో అన్నాదమ్ములుగా కలిసిమెలిసి జీవిస్తున్న లంబాడ ,కోయల మధ్య వర్గ విభేదాలు సృష్టిస్తున్నారని, ఎస్టి జాబితాలో నుండి లంబాడీలను తీసేయాలని సుప్రీంకోర్టులో కేసు పెట్టిన విషయమై సేవాలాల్ సేన బూర్గంపాడు మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాగే వ్యవహరిస్తే రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భంగపాటు తప్పదని జోష్యం చెప్పారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ నుండి తెల్లం వెంకట్రావును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక ఉపాధ్యక్షులు అజ్మీర వెంకన్న నాయక్, బూర్గంపాడు మండల యూత్ ప్రెసిడెంట్ తేజావత్ ప్రేమ్ కుమార్, సారపాక టౌన్ అధ్యక్షులు ఆంగోతు రఘు, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ భూక్యా వినోద్ కుమార్, సారపాక టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గూగులోత్ శంకర్, సారపాక టౌన్ ప్రధాన కార్యదర్శి బాదావత్ నాగరాజు, భూక్య రంగ, లకావత్ హరిలాల్, గుగులోత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ శాఖ స్థలం కేటాయిస్తే సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తాం

**-రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించటమే లక్ష్యం**

**-విద్యుత్ శాఖ డిఈ**

బూర్గంపహాడ్ ,జూలై 31, ప్రభాత వార్త:

నాగినేని ప్రోలు రెడ్డిపాలెం రెవిన్యూ గ్రామాల పరిధిలోని రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలంటే రెవెన్యూ శాఖ ప్రభుత్వ స్థలం అందిస్తే సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని విద్యుత్ శాఖ డి ఈ జీవన్ కుమార్ అన్నారు. నాగినేని ప్రోలు రెడ్డిపాలెం రెవెన్యూ గ్రామాల పరిధిలో అయిన రెడ్డిపాలెం, ముసలిమడుగు, రామాపురం ప్రాంతాలలో ఉన్న పంట పొలాల రైతులతో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ వేణు, సారపాక ఏ ఈ ఉపేందర్ లతో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించారు. రైతులు పడే ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ అంతరాయం లేకుండా అందించేందుకు సుమారు రెండున్నర కోట్ల వ్యయంతో సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ సబ్ స్టేషన్ వలన కృష్ణసాగర్, బత్తుల నగర్ గ్రామాలకు కూడా విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. తాసిల్దార్ కు ఇటీవల సారపాక ఏఈ వినతిపత్రం అందించారు. ప్రభుత్వ స్థలం చూపించిన వెంటనే సబ్స్టేషన్ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైన్మెన్ ప్రసాద్, నాగిని ఎన్ని ప్రోలు రెడ్డిపాలెం, ముసలమడుగు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# జడ్.వీరభద్రాపురం -కొమురం వారి గుంపు మధ్య రహదారి నిర్మించాలి

**-జడ్.వీరభద్రాపురంలో సమస్యలు పరిష్కరించాలి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని జడ్.వీరభద్రాపురం గ్రామంలో నెలకొని ఉన్న అనేక సమస్యలను ప్రభుత్వ అధికారులు తక్షణమే పరిష్కరించాలని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ డిమాండ్ చేశారు. జడ్.వీరభద్రాపురం పార్టీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సమస్యలను సీపీయం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ .. జడ్.వీరభద్రాపురం నుంచి కొమురం వారి గుంపుకు వెళ్ళే రహదారి హస్త్యవస్తంగా ఉందని, సుమారు కిలీమీటరున్నర రహదారి అధ్వానంగా తయారై రైతులు విద్యార్థులు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎంపీపీ పాఠశాలకు వెళ్ళే పిల్లలు రహదారి సక్రమంగా లేక పాఠశాలకు వెళ్ళకుండా చదువులకు దూరంగా ఉంటున్నారని, కొంతమంది ఇతర ప్రాంతాలకు వెళ్ళి చదువుకునే దుస్థితి నెలకొందని రహదారికి మరమ్మత్తులు నోచుకోక ఒక పక్కమిషన్ భగీరథ ద్వారా మంచినీరు సరఫరా లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. అలాగే గ్రామంలో పాఠశాల సమీపంలో తెల్లం భీమయ్య ఇంటివద్ద మంచినీటి బోరు శిథిలావస్థకు చేరుకుందని, మరోపక్క మిషన్‌భగీరథ నీళ్ళు లేక ఆ గ్రామస్తులు తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారని, అలాగే గ్రామంలో అంగన్ బిల్డింగ్ వద్ద ఆవరణలో నీళ్ళు నిల్వ ఉండి చిన్నపిల్లలు అవస్థలు పడుతున్నారని ఇలా అనేక సమస్యలు గ్రామంలో నెలకొని ఉన్నాయని, తక్షణమే సంబంధిత అధికారులు గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొమురం చంటి, సోయం వెంకటేశ్వరరావు, కొమురం పెంటయ్య, కొమురం చిట్టిబాబు, శ్రీను, నవీన్, పవన్‌కుమార్, లక్ష్మీనర్సు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు -పాయం



చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలం బుధవారం సుందరయ్య కాలనీలో ఆదివాసి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఇర్ప ప్రకాష్ దొర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసి చైర్మన్ పాయం సత్యనారాయణ దొర మాట్లాడుతూ.. రిజర్వేషన్ మెజార్టీ వర్గంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ల అవకాశాలు లబ్ధి పొందింది నిజం కాదా అని, భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకటరావు పై కక్షపూరితంగా ఆరోపణలు చేయటం, ఆదివాసి సమాజం సహించదని అన్నారు, రిజర్వేషన్ల హక్కులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని, ముఖ్యంగా భారత రాజ్యాంగం ఐదో షెడ్యూలు 1950 తెలంగాణ రాష్ట్రంలో 9 ఆదివాసి తెగల కు దక్కవలసిన విద్య, ఉద్యోగ, రాజకీయ ఆర్థిక రంగాలలో ఆదివాసి సమాజం వెనుకబడి ఉన్నదని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ల ఫలాలు నిజమైన అర్హులకు అందించడంలో కోసం విఫలమయ్యారని, ఖచ్చితంగా ఆదివాసి హక్కుల కోసం ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. సమావేశంలో చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, పాలెం నాగరాజు, ఇర్ప అరుణ్ కుమార్, పర్శిక రాజు, కారం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌కో, జెన్కోలకు సంబంధించిన రూ.36,661.57 కోట్లు తక్షణమే సింగరేణికి చెల్లించండి

**- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ డిమాండ్**





కొత్తగూడెం, జూలై 30 – ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్కోలకు సంబంధించిన రూ.39,661.57 కోట్లు సింగరేణికి తక్షణమే చెల్లించాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ నాయకులు డిమాండ్ చేశారు. కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5 గనిలో బుధవారంపిట్ సెక్రటరీ ధరావత్ నాగేశ్వరరావు అధ్యక్షతన మావేశం జరిగింది. ఈ సందర్భంగా ఓవర్‌మెన్ గోపీకృష్ణ, జనరల్ అసిస్టెంట్ ఆత్రేయలు యూనియన్‌లో నూతనంగా చేరారు. వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏబీకేఎంఎస్ కార్యదర్శి, వేజ్‌బోర్డు సభ్యుడు మాధవనాయక్, స్టాండర్డైజేషన్ కమిటీ మెంబర్ టీఎస్ పవన్‌కుమార్‌లు పాల్గొని ప్రసంగించారు. ట్రాన్స్‌కో నుంచి విద్యుత్ బకాయిఉలు రూ.24918.32 కోట్లు, జెన్కో నుంచి బొగ్గు బకాయిలు రూ.15120.80 కోట్లు కలిపి మొత్తం రూ.39661.57 కోట్లు సింగరేణికి రావాల్సి ఉందని, గత ప్రభుత్వ హయాంలో రూ.26 వేల కోట్లు బకాయిలు పెండింగ్‌గా ఉన్నా, ప్రస్తుత ప్రభుత్వరా మొత్తాన్ని మరింత పెంచి రూ.39,661.57 కోట్లకు చేర్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా భారీ మొత్తంలో బకాయిలు నిలిచిపోవడం వల్ల సింగరేణి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోందని, ప్రభుత్వం ఈ మొత్తాలను సకాలంలో చెల్లిస్తే ఒస్థ కొత్త ప్రాజెక్టులను ప్రారంభించేందుకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు. ఇలాగే కొనసాగితే సింగరేణి సంస్థ కూడా ఆర్‌టీసీ లాంటి పరిస్థితుల్లోకి జారిపోతుందన్న అంచనాలు వెలువడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై బకాయిలు వసూలు చేయడానికి గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘమైన ఐఎన్‌టీయూసీ తమ బాధ్యతను విస్మరించడం గమనార్హం. బకాయిలు చెల్లింపునకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే కార్యక్రమాల్లో బీఎంఎస్ సంపూర్ణ మద్దతు అందించేందుకు సిద్ధంగా ఉంది అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘచాలక్ జి. వెంకట్ రెడ్డి, కార్పొరేట్ ఉపాధ్యక్షులు జీవీ కృష్ణారెడ్డి, కార్పొరేట్ సెక్రటరీ గణేష్, ఏరియా జాయింట్ సెక్రటరీ గంధం సతీష్, పెన్షన్ అసోసియేషన్ అధ్యక్షుడు సంగం చందర్, ఉపాధ్యక్షుడు రాజమోళి, పిట్ కమిటీ సభ్యులు మాలోత్ సుధాకర్, ఏ. మోహన్, రంజిత్, గోపి కృష్ణ, ఆత్రేయ తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు బీసీల ఐకమత్యంతో ముందుకు సాగాలి

**- రెండు జాతీయ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయి**

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వనమా రాఘవేందర్‌రావు**



కొత్తగూడెం టౌన్, జూలై 30 – ప్రభాతవార్త:

42 శాతం బీసీ రిజర్వేషన్ తేలుకుంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి గుణపాఠం చెబుతామని, రిజర్వేషన్ సాధించేవరకు బీసీలంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వనమా రాఘవేందర్‌రావు అన్నారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించిన ఒకరోజు నిరసన నిరాహార దీక్షలో ఆయన పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. బీసీలను ఓట్ల కోసమే చూడకండి రాజ్యాంగబద్ధంగా మాకు రావాల్సిన పదవులను మాకు ఇవ్వాలని, ఇలానే ఉంటే స్థానిక ఎన్నికల్లో ఖచ్చితంగా బుద్ధి చెప్తామన్నారు. బీసీలకు, సబ్బండ వర్గాలకు న్యాయం చేసిన నాయకుడు కేసీఆర్ ఒకరే అని అన్నారు. బీసీలకు న్యాయం జరగకపోతే బీసీల తడాఖా ఏంటో చూపెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సంఘం నాయకులు భూపతి శీను, తాండ్ర వెంకటేశ్వర్లు, కొదమూరు సత్యనారాయణ, మల్లయ్య, మల్లెల రామనాథం, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ కౌన్సిలర్లు రుక్మందర్ బండారి, అంబుల వేణు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాండ్ర నాగబాబు, గౌస్, మల్లలా శ్రీరామ్ మూర్తి, సత్యనారాయణ (సంపు), నవతన్, బొమ్మిడి రమాకాంత్, బొందుగుల శ్రీధర్, పిల్లి కుమార్, నిజాం, వినోద్, కరాటే శీను, నరేందర్, హబీబ్, తెలంగాణ సురేష్, మజీద్,ఆవునూరి చంద్రయ్య, హైమత్, బీ శ్రీనివాస్, బీసీ, మరియు ఎస్ టి, ఎస్ సి సంఘాల నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గృహాల్లో విద్యార్థుల పట్ల వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**- ఐటీడీఏ పీవో రాహుల్**



ములకలపల్లి, జూలై 30 ప్రభాతవార్త :

వర్షాకాలం నేపథ్యంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నడపబడుతున్న వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల పట్ల వార్డెన్ ప్రత్యేక బాధ్యత తీసుకుని మెనూ ప్రకారం పౌష్టికాహారం అందేలా చూడాలని, రాత్రిపూట పిల్లలు ఎవరు బయటికి రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ పీవో రాహుల్ అన్నారు. బుధవారం ములకలపల్లి మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సంబంధిత వార్డెన్ ను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలోని పరిసరాలు డార్మెటరీ పరిశీలించి విద్యార్థులందరికీ సరిపడా మంచాలు ఉండాలని, వర్షాకాలం నడుస్తున్నందున రాత్రిపూట పిల్లలు ఎవరు బయటికి వెళ్ళకూడదని, కిటికీలకి తప్పనిసరిగా మెస్ వేయించాలని, ముఖ్యంగా స్టడీ అవర్స్ సమయంలో కరెంటు సమస్య లేకుండా చూడాలని అన్నారు. అలాగే విద్యార్థులకు కొత్త మెనూ ప్రకారం తాజా కూరగాయలతో భోజనాలు అందించాలని, జిసిసి ద్వారా సరఫరా చేసే సామానులు పరీక్షించి తీసుకోవాలని, బియ్యం పప్పులు, ఉప్పులు పురుగులు పట్టకుండా జాగ్రత్తలు వహించాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి వంటగదిని ప్రతిరోజు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పిల్లలకు వండిన ఆహారాన్ని వేడిగా ఉన్నప్పుడే వడ్డించాలని, నిలువ ఉంచిన ఆహారాన్ని పొరపాటున కూడా విద్యార్థులకు పెట్టకూడదన్నారు. వసతి గృహంలో పని చేయుచున్న వార్డెన్ పనితీరు మార్చుకోవాలని, స్థానికంగా ఉంటూ విద్యార్థులకు అందుబాటులో ఉండాలని, ఇప్పటికే ఈ వసతి గృహంలో పనిచేయుచున్న వార్డెన్ సిబ్బందిపై చాలా ఫిర్యాదులు వస్తున్నాయని, ఇకముందు ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఏ మాత్రం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించినట్లు మరలా నా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వార్డెన్ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏ సి ఎం ఓ రమేష్, వసతిగృహం వార్డెన్ రాంబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిసా గ్రామసభ నేటికి వాయిదా...

**- సుమారు పదిమంది గిరిజనులకే గ్రామ సభ పరిమితమవ్వటం గమనార్హం**



అన్నపురెడ్డిపల్లి, జూలై 30 (ప్రభాతవార్త):

షెడ్యూల్ ప్రాంతమైన అన్నపురెడ్డిపల్లి మండలంలో మద్యం షాపుల ఏర్పాటుకు పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీలోని రైతు వేదికలో పీసా గ్రామసభను బుధవారం నిర్వహించారు. ఐటీడీఏ పీవో బి రాహుల్ ఆదేశాల మేరకు నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న వారిలో గిరిజనేతరులే ఎక్కువ శాతం ఉండి. సుమారు పదిమంది గిరిజనలుతోనే సమావేశ నిర్వహణ పరిమితమవ్వటం సభలో ముఖ్య గమనార్హంమైంది. సమావేశంలో ప్రధాన అంశంమైన మద్యం షాపులు ఏర్పాటు ఆమోదంకు కోరం లేనందున పిసా గ్రామసభను ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి నేటికి వాయిదా వేశారు. గ్రామసభలో ఎంపీఓ షబ్నా, గ్రామపంచయతీ సెక్రటరీ నరేష్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ రావు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కేంద్ర ప్రభుత్వ పెండింగ్ నోటరీలను వెంటనే భర్తీ చేయాలి



కొత్తగూడెం లీగల్, జూలై 30 – ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం 2021 లో ఇచ్చిన కేంద్ర ప్రభుత్వ నోటరీ నోటిఫికేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రం లో దరఖాస్తు చేసియున్న 1900 మంది న్యాయవాదులను వెంటనే నోటరీలుగా నియామకం చేయలని ఐలూ జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపీకృష్ణ అన్నారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుకు వినతి పత్రాన్ని అందించారు, గత నాలుగు సంవత్సరాలుగా ఈ సమస్య పరిష్కారం కావడం లేదు అని, కేంద్ర ప్రభుత్వ న్యాయ శాఖ భాథ్యులతో ఈ విషయం పై చర్చించి పెండింగ్ లో ఉన్న నోటరీలను వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, కొత్త నోటరీ నోటిఫికేషన్ విడుదల కు కృషి చేయాలని కోరారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రామచంద్ర రావుకు ఐ.యల్. పి.ఏ జిల్లా కమిటీ కమిటీ కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ, సుంకర భానుప్రియ, మహమ్మద్ సాదిక్ పాషా, యన్. ఉషారాణి, వడ్లకొండ హరి, దేవేంద్ర వర ప్రసాద్, అంకుష్ పాష, వి.రాజేశ్వరరావు, తదితరులు వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన రామచంద్రరావు సమస్య పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారని జనపరెడ్డి గోపి కృష్ణ తెలిపారు.

# సత్యరాజ్ మృతికి సంతాపం

రుద్రంపూర్, జూలై 30 – ప్రభాతవార్త:



రామవరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ బీసీ సెల్ నాయకులు సత్యారాజ్ మృతి పట్ల ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ తీవ్ర సంతాపం తెలిపారు. రామవరం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు సత్యరాజ్ మృతి చెందడం చాలా బాధాకరం అని అన్నారు. ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ లో నీతి నిజాయితీ క్రమశిక్షణ కలిగిన నాయకుడు అని ఒక సామాన్య కార్యకర్త నుంచి బీసీ సెల్ జిల్లా నాయకుడిగా ఎదిగిన సత్యరాజ్ అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ పార్టీ కార్యక్రమాలలో పాల్గొనేవారనివారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుతూ ఘన నివాళులు అర్పిస్తు ,వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో మల్లారపు కొమరయ్య, గుడివాడ రాము, జెట్టి మోహన్, అచ్చ నాగరాజు, జానీ పాషా, పవన్, నజీర్, వనం దాస్ గడ్డ మోహన్, నాగరాజు, బోధస్ కనకరాజు, చారి, భాను కమల్, నాగేశ్వరరావు, పాషా, రమేష్, శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు మౌళిక వసతులు ఏర్పాటు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

**- పాల్వంచ సొసైటీ అధ్యక్షులు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, జూలై 30 - (ప్రభాతవార్త):



అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు మౌళిక వసతులు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాల్వంచ మండలం పరిధి జగన్నాధపురం గ్రామంలోని పంచాయతీ కార్యాలయం పీసా గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారికీ అవసరమైన నీరు,రోడ్లు, డ్రైన్లు విద్యుత్, వైద్యం వంటి మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు.

**- ఏ4 మద్యం షాపు నిర్వహణకు ఆమోదం...**

పీసా గ్రామసభ లో జగన్నాధపురంలోని ఏ4 మద్యం షాపు నిర్వహణకు గ్రామస్తులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ నారాయణ, పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరావు, పీసా కమిటీ సభ్యులు ధర్మసోత్ రమేష్, బానోత్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పిటిసి మాలోత్ నందా నాయక్, కాంగ్రెస్ నాయకులు కొండం పుల్లయ్య, బండ్లపల్లి వెంకట నారాయణ, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్, ధర్మసోత్ సేవియా, బానోత్ బాలాజీ నాయక్, మలోత్ లోక్యా,బాబు రావు, వెంకటేష్, చింటూ, బిచ్చ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనపర్చిన విద్యార్థిని మనీషాకు సన్మానం

పాల్వంచ టౌన్, జూలై 30 - (ప్రభాతవార్త):



ఈ ఏడాది ఏప్రిల్ 19 నాడు జరిగిన నీట్ ఎండీఎస్ పరీక్షల్లో 12వ ర్యాంకు సాధించి ఉస్మానియాలో సీటు సంపాదించిన పాల్వంచ మార్కెట్ లో ఉంటున్న కొలారియా మనీషా అనే విద్యార్థినిని పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. అలాగే భారతదేశం మొత్తం మీద 646 ర్యాంకు సాధించింది తెలంగాణ స్టేట్ లో 12వ ర్యాంకు సాధించడం గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో ఇంకా ఇంకా ఉన్నతమైన ర్యాంకులు సాధించి ఇంకా గొప్ప చదువులు చదివి పేద ప్రజలకు వైద్య వరంగా అందరికీ అందుబాటులో ఉండాలని తెలియజేశారు.

## రాంచంద్రరావుకు పాల్వంచలో ఘన స్వాగతం

పాల్వంచ టౌన్, జూలై 30 - (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం తొలిసారి పాల్వంచకు వచ్చిన రాంచంద్రరావును బీజేపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతించారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు పూలమాలలతో హర్షధ్వానాలతో రాంచంద్రరావుకు ఆత్మీయంగా ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు మాట్లాడుతూ... రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షుడి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రాష్ట్రంలో బీజేపీని బలమైన ప్రత్యామ్నాయంగా నిలిపేందుకు రాంచంద్రరావు గారి నాయకత్వం కీలకమని తెలిపారు.పాల్వంచ ప్రజలు మరియు పార్టీ కార్యకర్తల్లో ఈ పర్యటనతో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు పొనిశెట్టి వెంకటేశ్వర్లు ,బుడగం రవి, భూక్యా సీతారాం నాయక్ , యడ్లపల్లి శ్రీనివాస్ , భూక్యా వెంకట్, రాజు, లక్ష్మణ్, వీరన్న, ప్రశాంత్, నరేష్, వెంకటరమణ, పద్మ, మల్లికా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే సంక్షేమ గురుకుల కళాశాల్లో స్పాట్ అడ్మిషన్లు

**- స్పాట్ కౌన్సిలింగ్కు ఆఖరి తేదీ ఆగస్టు 06**

అన్నపురెడ్డిపల్లి, జులై 30(ప్రభాతవార్త):



అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపులే వెనుకబడిన తరగతుల(బిసి)సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామని. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్కే బురాన్ బుధవారం తెలియజేశారు. బీఎస్సీ(ఎంపీసీఎస్, ఎంపీసీ, బిజెడ్సి), బీకాం(కంప్యూటర్ అప్లికేషన్స్), బిఏ గ్రూపుల్లో ఖాళీలు ఉన్నాయన్నారు. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు(బాలురు) విద్యార్హత, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలుతో హాజరుకావాలని. స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియకు ఆగస్టు 06 ఆఖరి తేదీ అని తెలిపారు.కళాశాల్లో వసతితో పాటు టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ అందించబడుతాయని. అధునాతన లేబరేటరీలు, కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్, పిజీ కోచింగ్, ఎంప్లాయిబులిటీ స్కిల్స్ ను అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యా బోధన ఉంటుందన్నారు. డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశ అవకాశంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడ్మిషన్ల ప్రక్రియ సందేహాలకు మొబైల్ నెంబర్లు 9059490623, 8500006021, 9392540836, 9951734877, 9553131588 సంప్రదించాలన్నారు.

## అడవులను సంరక్షించడం అందరి బాధ్యత: సిసిఎఫ్ భీమా నాయక్

**- వేట పేరుతో అడవి జంతువులను వేటాడితే ప్రభుత్వ పథకాలు కట్**

**- శ్రీనివాసరావు స్మృతి వనాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం**

చంద్రుగొండ ప్రభాతవార్త :



అడవులను సంరక్షించటం అందరి బాధ్యత అని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సీసీఎఫ్ భీమా నాయక్ అన్నారు. బుధవారం చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం అన్నపురెడ్డిపల్లి మండలం బూరుగూడెం గ్రామ శివారులో ఉన్న అటవీ ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. అక్కడే ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు అక్కడి నుంచి మంగళబోడు ప్రాంతంలో ఉన్న శ్రీనివాసరావు స్మృతి వనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అడవులు ప్రకృతి మనకు ఇచ్చిన గొప్ప సంపదన్నారు. అడవులు సంరక్షించడం ద్వారా కాలుష్యం నివారణతో పాటు వర్షాలు సమృద్ధిగా పడతాయన్నారు. అలాగే ఈ ప్రాంతంలో ఉన్న జీవరాశులన్నిటికీ ప్రాణవాయువునిస్తాయన్నారు. అలాంటి అడవులను పోడు పేరుతో నరకటం క్షమించరాని నేరమన్నారు. అలాగే అడవిలో నుంచి జీవరాసులు అడవులకు ఆనుకొని ఉన్న భూముల్లోకి వస్తుంటాయని అలాంటి జంతువులు వచ్చినప్పుడు వెంటనే ఫారెస్ట్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే వచ్చిన జంతువులు అడవిలోకి వెళ్లే విధంగా రైతులు కృషి చేయాలన్నారు. త్వరలోనే మంగళబోడు ప్రాంతంలో ఉన్న శ్రీనివాసరావు స్మృతి వనాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యంగా అటవీ జంతువులను వేట పేరుతో ఉచ్చులు బిగించడం, విద్యుత్ తీగలు అమర్చడం వంటివి చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలతో పాటు, వారికి వచ్చే ప్రభుత్వ పథకాలను రద్దు చేయడం జరుగుతుందన్నారు. కావున అడవులను, అడవి జంతువులను, రక్షించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ కృష్ణ గౌడ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, చంద్రుగొండ రేంజర్ సిహెచ్ ఎల్లయ్య, రేంజ్ సిబ్బంది, పాల్గొన్నారు.




## మహిళా సాధికారతకు సమిష్టి కృషి అవసరం

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్**

పాల్వంచ టౌన్, జూలై 30 - (ప్రభాతవార్త):



మహిళలకు సమాజంలో సముచిత స్థానం, గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్ అన్నారు. బుధవారం చంద్రోదయ సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, కొత్తగూడెం ఆధ్వర్యంలో నవ భరత్ పాల్వంచ మండలంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలు స్వశక్తితో ఆర్థిక స్వాలంబన సాధించే దిశగ తయారవ్వాలని అన్నారు. మహిళల రక్షణ కు అనేక చట్టాలు ఉన్నాయని అన్నారు. బాల్యవివాహాలు నిషేధం, వరకట్న నిషేధ చట్టం, పోక్సో యాక్ట్, గృహహింస చట్టం తదితర అంశాల పట్ల మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలు స్వశక్తితో బతికేందుకు ఉన్నత మార్గాలను అన్వేషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా, పాల్వంచ టౌన్ ఎస్సై కళ్యాణి, సఖి అడ్మిన్ శుభశ్రీ, భరోసా కేంద్రం రేణుక, స్వాతి మహిళా సంఘం ప్రోగ్రాం కోఆర్డినేటర్ సురేష్, చంద్రోదయ సోషల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఆదిలక్ష్మీ, కాంతమ్మ, విజయ, నాగమణి,సునీత, మాధవి, సఖి కౌన్సిలర్ రాజమణి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహంను ఆకస్మిక తనికి నిర్వహించిన న్యాయమూర్తి ఎం. రాజేందర్

పాల్వంచ టౌన్, జూలై 30 - (ప్రభాతవార్త):



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్, బుధవారం పాల్వంచ మండలం లోని నవభారత్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహమును ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ప్రిన్సిపాల్, వార్డెన్ కు ఆదేశించారు. ఈ సందర్భంగ వసతి గృహంలోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ ను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్‌కు తెలిపారు. హాస్టల్ వసతుల పట్ల న్యాయమూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి విద్యార్థినులతో మాట్లాడుతూ... ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



# ఎరువుల దుకాణాలు తనిఖీ

**- రైతులకు అందుబాటులో యూరియా**

**- ధనసరి పుల్లయ్య**

బోనకల్, ప్రభాతవార్త :



మండల పరిధిలో వివిధ ఎరువుల దుకాణాలను మరియు సహకార సంఘాలను జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య.సహాయ వ్యవసాయ సంచాలకులు(మధిర) విజయ చంద్ర. తనిఖీ చేయడం జరిగింది.మండల పరిధిలో ఎరువుల దుకాణాలలో మరియు సహకార సంఘాలలో సరిపడ యూరియా నిల్వలు అందుబాటులో ఉందని రైతులెవరూ యూరియా కోసం ఆందోళన పడవద్దని తెలియజేయడం జరిగింది. ఎరువుల డీలర్ల స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్, బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని మరియు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని



డీలర్లకు తెలియజేయడం జరిగింది. డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అలానే ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అదేవిధంగా జిల్లా వ్యవసాయ అధికారి మండలంలోని పత్తి పంటలను పరిశీలించారు. పత్తి లో రసం పీల్చే పురుగుల నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.5 మిలీ లీటర్ నీటికి కలిపి పిచికారి. చేసుకోవాలి. వర్షపు నీరు నిలబడిన చోట సూక్ష్మధాతు లోపం వచ్చే అవకాశం ఉంది కాబట్టి 10 గ్రాములు యూరియా లేదా 19:19:19 లేదా 13:0:45 లీటర్ నీటిలో కలుపుకొని వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి అని తెలియజేశారు. పెసర పంటను పరిశీలించి పొగాకు లద్దె పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మిలీ/లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలిపారు. అదేవిధంగా రైతులందరూ నానో(ద్రవ) యూరియా వాడటం ద్వారా పంట ఉత్పత్తి మరియు ఉత్పాదకత పెరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ హుస్సేన్ సాహెబ్, సహకార సంఘం సెక్రటరీలు రైతులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకులంను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీవో

మధిర జూలై 30 ప్రభాతవార్త :



మధిర మండలం కృష్ణాపురంలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/ కళాశాల,ముదిగొండ నందు ఈ రోజు ఆకస్మిక తనిఖీ జరిగింది.ముదిగొండ మండలం, మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) వాల్మీకి కిషోర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసారు. ఆయన కళాశాలను నిశితంగా పరిశీలించి అన్ని కోణాలలో తనిఖీ చేసారు. పరిశుభ్రత, వైద్య సదుపాయాలు ఆహార విషయాల గురించి విద్యార్థులతో మాట్లాడి ఆరా తీశారు. వివిధ విషయాలలో సంబంధిత కాంట్రాక్టర్లను సమాచారం అడిగి తెలుసుకుని మరికొన్ని సూచనలు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కనగాల శ్రీనివాస్ రావుతో మాట్లాడుతూ, విద్యార్థుల విషయంలో సిబ్బంది పూర్తి అప్రమత్తత కలిగి ఉండాలని, ప్రభుత్వం గురుకులాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అనేక సదుపాయాలు కల్పిస్తుండగా వాటిని పూర్తిగా విద్యార్థులకు అందించే విధంగా కృషి చేయాలని సూచించారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి...

**- వెంటనే పెన్షనర్ల బకాయిలు ఇవ్వాలి...**

**- చావా రవి డిమాండ్**

చింతకాని ప్రభాతవార్త జూలై 30:



ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ తెలంగాణ రా ష్ట్రఅధ్యక్షుడు చావా రవి తెలిపారు ఎంపీపీ ఎస్ నాగులవంచ హెడ్మాస్టర్ వలపర్ల కృష్ణ రిటైర్మెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజయ్యారు ఈ సందర్భంగా చావా రవి మాట్లాడుతూ చాలా నిబద్ధతతో పనిచేసే ఉపాధ్యాయ వృత్తికి ఇటు సంఘానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చి రిటైర్మెంట్ అవుతున్న కృష్ణ కి శుభాకాంక్షలు తెలియజేశారు...ప్రభుత్వాన్ని రిటైర్మెంట్ ఉపాధ్యాయుల పెన్షన్ బకాయిలు, కముటేషన్ గ్రాటివిటీ, జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ ఇంకా ఇతర మెడికల్ బిల్స్ ప్రభుత్వం గత నెలలో క్యాబినెట్లో తీర్మానించిన విధంగా ప్రతినెలా 700 కోట్లు ఇస్తా అని చెప్పి 183 కోట్లు మాత్రమే రిలీజ్ చేసిందనీ ఇంతవరకు జూన్ , జులై నెల బాకాయిలు ప్రభుత్వం ఇవ్వకుండా తాత్సారం చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు ఉపాధ్యాయులు సమస్యల మీద సంఘపరంగా కలిసివచ్చే ఇతర సంఘాలతో గేళీశిది ఆధ్వర్యంలో ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో ,ఆగస్టు 23న రాష్ట్రంలో ధర్నాలు చేపడతామని ఆయన అన్నారు ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల యొక్క బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ..టిఎస్ యుటిఎఫ్ చింతకాని మండల బాధ్యులు తోటకూరి శ్రీనివాసరావు జిడిఎస్వీ రమణ ,యు.నాగేశ్వరావు,సిహెచ్ కేశవులు, కె.వి రత్నం,లక్ష్మి, విజయ, సుజాత, శైలజ హనుమంతరావు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులను విమర్శించే హక్కు బీజేపీకి లేదు: వేములకొండ

కొణిజర్ల జూలై 30 ప్రభాతవార్త:



మండల పరిధిలో చినమునగాల గ్రామంలో బుధవారం జరిగిన సిపిఐ శాఖ సమావేశంలో మండల మాజీ సిపిఐ కార్యదర్శి వేములకొండ రమేష్ మాట్లాడుతూ గత మంగళవారం ఖమ్మంలో జరిగిన బిజెపి సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మాట్లాడుతూ కమ్యూనిస్టులు దేశవ్యాప్తంగా కాదు ప్రపంచవ్యాప్తంగా తుడుచుపెట్టకపోయారని, పొత్తులతో అక్కడక్కడ గేలుస్తున్నారని మాట్లాడటం సమంజసం కాదని విమర్శించారు.బిజెపి పార్టీ మతాన్ని అడ్డుపెట్టుకొని అధికారంలోకి వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు పెట్టుకోవాలని తెలిపారు నిరంతరం సమస్యల మీద పోరాడే శక్తి సామర్థం గల పార్టీ ఏదైనా ఉన్నది అంటే అది కేవలం కమ్యూనిస్టు పార్టీలేనని గుర్తు చేసుకోవాలని, అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం బిజెపి పార్టీ జిల్లాలో డిపాజిట్లు గల్లంతయిన విషయన్నీ గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. కమ్యూనిస్టులు ప్రపంచవ్యాప్తంగా ఏడు దేశాలలో ప్రాతినిధ్యం వహింస్తున్న సంగతి కూడా గుర్తు చేసుకోవాలని అన్నారు.అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గతంలో మాట్లాడటం వలన ఈ రోజున తెలంగాణ రాష్ట్రం లో తెలుగుదేశం పార్టీ అడ్రస్ గల్లంతు అయినట్లుగా బిజెపి పార్టీకి కూడా తెలంగాణలో అదే గతి పడుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో బిజెపి పార్టీలో చేరుతామని అగ్ర నాయకులతో సంప్రదించిన వేరే పార్టీ నాయకులు ఎవరైనా ఉంటే వారి పేర్లను ధైర్యం ఉంటే బహిరంగంగా చెప్పాలి కాని, ఆలా చెప్పలేని కల్లబొల్లి మాటలను మాట్లాడే హక్కు బిజెపి నాయకులకు లేదని ఆయన అన్నారు. ఏది ఏమైనా ఖచ్చితంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుల కంచుకోటనే అని మాజీ మండల కార్యదర్శి వేములకొండ రమేష్ అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి నాయకులు పాపగంటి సుదర్శన్, సాంసోన్,నాగారపు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి సంక్షేమ ఫలాలు కాంగ్రెస్ ప్రజాపాలనతోనే సాధ్యం

**- ఆరు గ్యారెంటీలు మహిళా సంక్షేమంపై విస్తృత ప్రచారం**

**- స్థానిక ఊరిలో ఏకగ్రీవాలే లక్ష్యంగా పని చేయాలి**

**- కార్యకర్తల సమావేశంలో దిశా నిర్దేశం చేసిన మల్లు నందిని**



మధిర జూలై 30 ప్రభాతవార్త :

తెలంగాణ ప్రజల ఆకాంక్షతో ఏర్పడిన రాష్ట్రంలో పదేళ్లపాటు దొరల పాలన కొనసాగిందని ప్రస్తుతం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనాన్ని అందిస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని అన్నారు . బుధవారం మధిర మండల పరిధిలోని మాటూరుపేటలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధిర నియోజకవర్గం అభివృద్ధిలో సాగు తాగునీరు రహదారుల విస్తరణ, విద్యా రంగానికి చెందిన కళాశాలల నిర్మాణం ఐటిఐ నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంతో పాటు అనేక అభివృద్ధి పథకాలు, ఇతర మౌలిక వసతుల కల్పన కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వందలకోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరుగుతున్నదని, తద్వారా ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతుందని అన్నారు. మధిర ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన బట్టి విక్రమార్క హోస్టల్లో డిప్యూటీ సీఎం స్థానం తో పాటు ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేస్తున్నారని రాష్ట్రంలో ఎన్నికల ముందు పాదయాత్ర నిర్వహించి గుర్తించిన అనేక అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా గ్యారంటీ పథకాలతో పాటు అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత పై దృష్టి సారించిమహిళల కలలను నిజం చేస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు పంపిణీ సన్న బియ్యం గృహ జ్యోతి గృహలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకాలను రైతు రుణమాఫీ రైతు భరోసా వంటి అంశాలు ప్రతి ఒక్కటి గ్రామస్థాయిలో ఇంటింటికి చేరేలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆమె కోరారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో ఏకగ్రీవ విజయాలనందుకునే దిశగా పార్టీలో కొత్తగా చేరిన వారిని కలుపుకొని సమన్వయంతో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతమైన పాత్ర నిర్వహించాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, జిల్లా లో కాంగ్రెస్ పార్టీ పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని, ప్రస్తుతం ప్రజా సంక్షేమ ప్రజా పాలన అందిస్తున్న తరుణంలో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కూడా ఏకపక్షంగా ఉండనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పార్టీకి వెన్నెముకగా పేర్కొన్నాయన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త నాయకుల పై ఉన్నదని అన్నారు. మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేజెండ్ల సాయి, జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండానే రెండస్తుల నిర్మాణం...

- పనులను నిలిపివేయాలని నోటీసు ఇచ్చిన పంచాయతీ సిబ్బంది
- నోటీసులు ఇచ్చినా ఆగని అక్రమ నిర్మాణాలు...

**చుంచుపల్లి, జూలై 30 – ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంగా కొత్తగూడెం ఏర్పాటు కావడంతో పాటు ఇప్పుడు కొత్తగా కార్పోరేషన్‌గా రూపుదాల్చడంతో అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేని నిర్మాణాలు ఎక్కువైపోయాయి... ఎక్కడ చూసినా బహుళ అంతస్తుల నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి. అయితే ఈ నిర్మానాలన్నీ అధికారుల అనుమతులు ఉన్నా లేకపోయినా కానీ సదరు యజమానులు దర్జాగా నిర్మించుకొని గృహ ప్రవేశాలు చేసుకొని అధికారుల వద్ద నుంచి ఇంటి పన్ను రశీదులు కూడా పొందేస్తున్నారు. అయితే అది అన్ని చోట్ల జరగని విద్యానగర్ కాలనీ పంచాయతీలో సిబ్బంది నిరూపించారు. అనుమతులు లేకుండా హనుమాన్ టెంపుల్ సమీపంలో నిర్మించే భవనాన్ని పరిశీలించి పనులను ఆపివేయాలని లెటర్ కూడా ఇచ్చారు.

**– పనులను నిలిపివేయాలని లెటర్ ఇచ్చిన పంచాయతీ సిబ్బంది**

జిల్లా కేంద్రం సమీపంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీ పరిధిలో ఉన్న స్థలంలో ముందస్తు అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం చేస్తున్నారని గుర్తించిన పంచాయతీ సిబ్బంది పనులు నిలిపివేయాలని నోటీసు ఇచ్చారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం2018 సెక్షన్ 113, 114, గతంలో గ్రామ పంచాయతీ నుంచి ఇచ్చిన నోటీసులు 38/2025 ప్రకారం పనులు నిలిపివేయాలని సూచించారు. “ ఈ భవన నిర్మాణం గురించి పంచాయతీ నుంచి ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా అక్రమంగా మీరు నిర్మాణం చేస్తున్నారు. ఇది తెలంగాణ పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధం... విద్యానగర్ పంచాయతీ 1/70 చట్టం పరిధిలో ఉంచబడింది. కావున ఎటువంటి నూతన నిర్మాణాలు చేపట్టరాదు... ఈ నోటీసు అందని ఏడు రోజుల లోపల మీరు నిర్మించిన అక్రమ నిర్మాణమును నిలిపివేయగలరు అని తెలియపరుస్తున్నాం. లేనిచో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం ప్రకారం మీపై తదుపరి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అక్రమ నిర్మాణమును నిలుపుదలకు తగు చర్యలు గైనకొనబడునని తెలుపునైనది. తదుపరి ఏమైనా నిర్మాణాలు చేపట్టిన తమరిపై తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం మీపై తగు చర్యలు గైకొనబడునని” ఆ నోటీసులో పేర్కొన్నారు.



**– నోటీసులు ఇచ్చినా ఆగని అక్రమ నిర్మాణాలు...**

అక్రమ నిర్మాణాలు ఇపివేయాలని తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సూచిస్తూ సిబ్బంది నోటీసులు ఇచ్చినా కానీ కొంతమంది వాటిని బేఖాతరు చేస్తూ అక్రమంగా నిర్మాణాలు జరుపుతున్నారు. అయితే తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిపితే చర్యలు తీసుకుంటారనే విషయం వారికి తెలిసినా కానీ ఎందుకు ఉల్లంఘిస్తున్నారు..? ఇంత పకడ్బందీగా నిబంధనలు.. చట్టం ఉంటే అధికారులు ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. నోటీసులు ఇవ్వడమే కాదు... ఆ నోటీసులో పేర్కొన్న ప్రకారం యాక్షన్ తీసుకుంటే మరోసారి ఇంకొకరు అక్రమ నిర్మాణాలు జరిపే ముందు ఖచ్చితంగా అనుమతులు తీసుకోవాలనే ఆలోచనలోకి వస్తారంటూ ప్రజలు చెప్పుకొస్తున్నారు. ఇకనైనా అధికారులు అక్రమ నిర్వాణాలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# అథమంలో పారిశుధ్యం...?

- -దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజీలు...!
- -మనుషులపై స్వైర విహారం చేస్తున్న దోమలు..
- -బ్లీచింగ్, దోమల ఫాగింగ్ మరిచిన గ్రామాధికారులు..
- -విష జ్వరాలతో మంచం పడుతున్న ప్రజలు...

**కొణిజర్ల జూలై 30 ప్రభాత వార్త:** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి, మెరుగైన జీవన ప్రమాణానికి ప్రధాన గీటురాయి. కాగా అట్టి పరిసరాల శుభ్రతా పని చర్యలను కొందరు అధికారుల నిర్లక్ష్య ధోరణితో మరవడంతో గ్రామాల్లో ఎక్కడికక్కడ డ్రైనేజీలు పూడికతో నిండుకొని మురుగు, చెత్త పేరుకుపోవడంతో, దోమలు విజృంభించి మనుషులపై స్వైర విహారం చేస్తుండడంతో , రోగాలతో మంచం పడుతున్నా, అధికార యంత్రాంగం వుదాసీనత ధోరణి వీడటంలేదని కొణిజర్ల మండల ప్రజలు వాపోతున్న తీరుపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం. మండల పరిధిలో గల కొణిజర్ల, పెద్దగోపతి, కాచారం, చిన్నమునగాల, సింగరాయపాలెం, తదితర గ్రామాల్లో ఎక్కడికక్కడ పూడిక, చెత్త తో డ్రైనేజీలు నిండుకోవడంతో మురుగు పేరుకొని దుర్గంధం వెదజల్లుతూ, దోమలకు నిలయాలుగా మారి విజృంభిస్తూ మనుషులపై స్వైర వ్యవహారం చేస్తూ, రోగాల బారిన పడి, మంచం పడుతున్నా అధికారులు పట్టింపు చర్యలు కూడా నోచుకోని దుస్థితి కరువైందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. వాస్తవానికి అధికార యంత్రాంగం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రత చర్యలు చేపడుతూ, దుర్గంధం, క్రిములు, కీటకాల నివారణకు ఎప్పటికప్పుడు, చెత్త తరలింపు, బ్లీచింగ్ చేస్తూ, నెలలో కనీసం అవసరాన్ని బట్టి నాలుగు నుండి ఐదు సార్లు వరకు దోమల నివారణకు, దోమల మందు ఫాగింగ్ చేయవలసి ఉంటుంది. కానీ కొందరి అధికారుల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం ద్వారా ఎక్కడికక్కడ పారిశుద్ధం పడకేసి అస్తవ్యస్తమై అధమంగా మారిన పరిస్థితులు కళ్లకు కనబడుతున్నా, సంబంధిత అధికారులు మాత్రం వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రకటనలు చేస్తూ ఉన్నా, అట్టి ప్రకటనలు గ్రామీణ స్థాయిలో ఉన్న అధికారులకు మాత్రం పట్టింపుకు నోచుకున్న దాఖలాలు కనబడటం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇలా మిగతా గ్రామాల్లో కూడా పరిస్థితి అట్లే ఉంది. కాగా ప్రస్తుత వర్షాకాల సీజన్ దృష్ట్యా ప్రజలు డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా తదితర రోగాల బారిన పడుతున్న దుస్థితి నెలకొన్నది. తక్షణమే సంబంధిత అధికార యంత్రాంగం మేల్కొని అస్తవ్యస్తంగా మారిన పారిశుద్య సమస్యను , పరిష్కరించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.





# తహసీల్దార్ వైఖరి పై ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా..!

- -చర్చనీయాంశంగా అవినీతికి అడ్డాగా తహసీల్దార్ కార్యాలయం కథనం.!
- -సీసీ కెమెరా ఫుటేజ్ లను పరిశీలిస్తే వెలుగులోకి వాస్తవాలు

**తిరుమలాయపాలెం, జూలై 30(ప్రభాతవార్త):** అవినీతికి అడ్డాగా తిరుమలాయపాలెం తహసీల్దార్ కార్యాలయం అనే శీర్షికన “వార్త“ తెలుగు దినపత్రికలో లో ఇటీవల ప్రచురితమైన కథనం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మండలంలోని అనేక గ్రామాల నుండి పలు పనుల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయం నకు వచ్చే ప్రజలకు అక్కడ పనులు జరుగక, సిబ్బంది కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యవహారాన్ని “వార్త “ పత్రిక ద్వారా వెలుగు లోకి వచ్చింది. భూమి రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలకి అన్ని కాగితాలు పరిశీలించి రిజిస్ట్రేషన్ చేయకుండా విధుల్లో నిర్లక్ష్య ధోరణి అవలంబించడం, సమయ పాలన పాటించకుండా ఇష్టానుసారంగా విధులకు హాజరు కావడం పై ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నాయి...



వార్త

అవినీతికి అడ్డాగా తహసీల్దార్ కార్యాలయం..!



**– ప్రజా ప్రభుత్వానికి విరుద్ధంగా తహసీల్దార్ వైఖరి**

ప్రజలకి మేలు జరిగేలా సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుంటే అందుకు విరుద్ధంగా తహసీల్దా ర్ వ్యవహరిస్తున్నారు. భూ రికార్డులను పరిశీలించి నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయాల్సిన ఆయన అనేక సాకులు చూపుతూ పనిని వాయిదా వేస్తున్నారు. కొత్త చట్టం నిబంధనలు అంటూ బాధితులను రోజుల తరబడి చెప్పులు అరిగేలా కార్యాలయం చుట్టూ తిప్పుతూ ముప్పు తిప్పలు పెట్టడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. రిజిస్ట్రేషన్ కోసం కావలసిన అన్ని కాగితాలు సక్రమంగా ఉన్నా సరే రిజిస్ట్రేషన్ చేయకుండా అడ్డుకట్ట వేస్తూ చుక్కలు చూపెడుతూండడంతో కన్నీటి పర్యంతమవుతున్నారు. గతంలో విధులు నిర్వహించిన తహసీల్దార్ లు అన్ని కాగితాలు, భూ సర్వే నంబర్, విస్తీర్ణం పరిశీలించి నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేశారు. పాస్ పుస్తకం కూడా మంజూరైంది. కానీ అదే భూమికి నేడు అదే కార్యాలయంలో మాత్రం రిజిస్ట్రేషన్ జరుగడం లేదు. బాధితులు నిరక్షయరాసులు కావడంతో పెద్ద సార్ మాటకి ఎదురు చెప్పలేక, ఏం చేయాలో తెలియక అయోమయంలో పడ్డారు. ఇదే కోవలో అనేక మంది బాధితులు సైతం సదరు తహసీల్దార్ వైఖరితో విసిగి వేసారినట్లు సమాచారం. తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న తతంగం అంతా బట్టబయలు కావాలంటే సీసీ కెమెరా ఫుటేజ్ ను నిశితంగా పరిశీలిస్తే ఇంటి దొంగలను ఇట్టే పట్టేయవచ్చు అని విశ్వనియ సమాచారం.

# ఏలువారిగూడెం చేతిపంపు ఆవరణంలో పారిశుద్ధం కరువు

- -పరిశుభ్రత లోపించి అస్తవ్యస్థంగా కనిపిస్తుందని విమర్శలు
- -వ్యాధులు ప్రబలుతున్నా పట్టించుకోని దుస్థితి.!
- -ఇటీవల కురిసిన వర్షాలతో దుర్గంధం!



**తిరుమలాయపాలెం, జూలై 30( ప్రభాత వార్త) :** గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉన్నా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయింది. ఇటీవల కురిసిన వర్షానికి ఆది మొత్తం తడిసిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. పారిశుధ్యం మెరుగుపర్చాలని పంచాయతీ కార్యదర్శులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు...



**పంచాయతీ కార్యాలయం, ఎదురుగా ఉన్న చేతిపంపు వద్ద పారిశుద్ధం కరువు...**

తిరుమలాయ పాలెం మండలంలోని ఏలువారి గూడెం గ్రామంలో పంచాయతీ కార్యాలయం ఆవరణంలో, ఎదురుగా ఉన్న చేతి పంపు వద్ద పరిశుభ్రత లోపించి అస్తవ్యస్థంగా కనిపిస్తుందని, స్వయంగా పంచాయతీ అధికారులతో పాటు పారిశుధ్య కార్మికులు ఉండే కార్యాలయం ఆవరణంలో గడ్డి మొలచి రోజుకు రోజు పెరి గి పెద్దదవుతున్న పంచాయతీ, కార్యదర్శి సిబ్బందికి అది కనిపించకపోవడం విడ్డూరంగా ఉందని, అలాగే నిత్యం ప్రజలు ఉపయోగించుకునే చేతిపంపు వద్దనే పంచాయతీ కార్యదర్శి పరిశుభ్రత పాటించకపోవడంతో దాని చుట్టూ చెత్త చెదారం పేరుకుపోయి అస్తవ్యస్తంగా ఉండడం నిజంగా ఆందోళన కలిగించే విషయమని, ఇది ఎక్కడో మారుమూల ప్రాంతం కూడా కాదని, నిత్యం గ్రామ ప్రజలు తిరిగే ప్రధాన సెంటర్ రహదారి పక్కనే గ్రామ పంచాయతీ ఎదురుగానే ఉందని, అయినా కార్యదర్శికి కనిపించకపోవడం వారి నిర్లక్ష్య ధోరణికి ఒక ఉదాహరణ అని గ్రామస్తులు తెలుపుతున్నారు. అసలే కొన్ని రోజులుగా ఎడతెరుపు లేకుండా వర్షాలు కురుస్తుండగా ఇంత నిర్లక్ష్యం తగలదని వారు తెలుపుతున్నారు.



**ప్రబలుతున్న వ్యాధులు..**

ఇటీవల వర్షాలు కురవడంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. విషజ్వరాలతో చిన్నారుల నుంచి పెద్దల వరకూ అల్లాడుతున్నారు. ప్రజానీకం వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు గ్రామాల్లో చెత్తను తొలగించడంతోపాటు మురుగునీటిని బయటకు పంపి బ్లీచింగ్ చల్లాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని, పరిశుభ్రత లేకపోవడం వలన చేతి పంపుల చుట్టూ మురికి పేరుకుపోయి, నీటిలో బ్యాక్టీరియా, వైరస్ లు చేరే అవకాశం ఉందిని, దీని వలన ప్రజలు కలుషిత నీటిని తాగడం వలన రోగాల బారిన పడతారని, ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉన్నందున తక్షణమే దీనిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కల్పించాలి

**-ప్రభుత్వ వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలి**
**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, జూలై, 30, ప్రభాత వార్త:** మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యులతో ఆసుపత్రుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. జిల్లాలో 4 ఏరియా ఆసుపత్రులు, 3 సామాజిక ఆరోగ్య కేంద్రాలు వైద్య విధాన పరిషత్ ద్వారా నిర్వహింప బ బడుతున్నాయన్నారు. సత్తుపల్లి, మధిర, కల్లూరు



ఏరియా ఆసుపత్రుల నూతన భవనాల నిర్మాణం పూర్తయి, ప్రారంభానికి సిద్ధం అయ్యాయన్నారు. ప్రారంభానికి ముందే త్రాగునీరు, పవర్ సప్లయి, టాయిలెట్స్ తదితర మౌళిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉండేట్లు, చిన్న చిన్న పనులు మిగులు ఉంటే యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. త్రాగునీటికి మిషన్ భగీరథ ద్వారా ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో వైద్యులందరూ ఆధార్ ఆధారిత హాజరు యాప్ లో నమోదు అవ్వాలని అన్నారు. అనుమతి, సమాచారం లేని గైర్హాజరు అవరాదని, క్షేత్ర స్థాయిలో వెళ్ళవలసి వస్తే, హాజరు నమోదు చిదవ వెళ్లాలని అన్నారు. ప్రతిరోజూ హాజరు నివేదిక సమర్పించాలని కలెక్టర్ అన్నారు.అందుబాటులో ఉన్న పరికరాల ఆడిట్ చేయాలని, మరమ్మత్తులో ఉన్న పరికరాల వివరాలు దృష్టికి తేవాలని, ప్రతి పరికరం పనిచేసే విధంగా మరమ్మతులు పూర్తిచేసుకుని, సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. అవసరమైన మందులు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఏవైనా మందులు అందుబాటులో లేక,సరఫరా లేకుండా ఉన్నట్లయితే, స్థానికంగా కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, బయటి మందులు రోగులకు రాయకూడదని అన్నారు. పరీక్షలు టి హబ్ కు పంపేవి కాకుండా, ఆసుపత్రుల్లో కిట్లు ఉన్నవి అక్కడే చేయాలని కలెక్టర్ తెలిపారు. టెస్టింగ్ పరికరాలు కావాల్సినవి అందుబాటులోకి తెస్తామన్నారు.మేజర్ ఆపరేషన్లు చేపట్టాలన్నారు. బ్లడ్ బ్యాంక్, డయాలసిస్ యూనిట్, మార్చురీ ల ఏర్పాటుకు అవసరమైన చోట ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రభుత్వ వైద్యులు సేవాదృక్పథంతో పనిచేయాలని, తమ వైఖరి మార్చుకోవాలని కలెక్టర్ అన్నారు. ఒక్కొక్కటిగా గ్యాప్ లన్ని పూరిస్తామన్నారు. ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని మంచి ఫలితాలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలకు కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-2024 ఐఏఎస్ బ్యాచ్ లో 11వ ర్యాంక్ సాధించిన సాయిశివాని అభినందించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, జూలై 30, ప్రభాత వార్త :** మనలో ఉన్న పట్టుదలకు, కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.2024 ఐఏఎస్ బ్యాచ్ లో 11వ ర్యాంక్ సాధించిన తెలంగాణ, వరంగల్ కు చెందిన ఇ. రాజు, రజిత దంపతుల కుమార్తె ఇ. సాయి శివాని తల్లిదండ్రులతో కలిసి బుధవారం ఖమ్మం కలెక్టరేట్, కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్, సాయి శివాని, ఆమె తల్లిదండ్రులకు శాలువా కప్పి కలెక్టర్ సన్మానించి అభినందనలు తెలిపారు.ఐఏఎస్ బాధ్యతలు, ట్రైనింగ్, పరిపాలన విధులు ఏ విధంగా ఉంటాయో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆమెకు వివరించారు.క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకున్నప్పుడే ప్రభుత్వ అధికారి, తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించగలరని అన్నారు.అధికారులు ప్రజలకు సేవలు అందించడానికి ఎంతో అవకాశమున్నదని, నేనం చేస్తున్నాను, సమాజం నా నుండి ఏం ఆశిస్తున్నది, నా పరిధిలో ఏం చేయగలను అన్నది ఆలోచించాలన్నారు.ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉన్నప్పుడే విధుల నిర్వహణ చేయగలమని, వృత్తికి న్యాయం చేయగలమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఆయన సూచించారు.మనం చేసే పనిలో అనేక ఇబ్బందులు, కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడాలి అని అన్నారు. సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తిని ఇచ్చేవారు ఉన్నారని, మనల్ని కష్టపడి చదువించిన తల్లిదండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని అన్నారు.చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని, జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఐఏఎస్ ఫస్ట్ ర్యాంక్ పాస్ అయ్యానని అన్నారు. మనకు ఉన్న సామర్థ్యంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

# పేదోడి సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం: వడ్డెబోయిన

**ఖమ్మం కార్పోరేషన్ జూలై 30 ప్రభత వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని 25వ డివిజన్లోని పలు వీధులు అద్దంకి వారి వీధి, రిక్క బజార్, బేబీ మూన్ స్కూల్ సందు, కుమ్మరి బజార్, హాజరయ్యా నగర్ ఎస్సీ కాలనీకి సంబంధించిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు డివిజన్ మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన సారథ్యంలో 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్, కాంగ్రెస్ పార్టీ వన్ టౌన్ ఇంచార్జ్ ఖాదర్ బాబా కాంగ్రెస్ నాయకులు ముక్తార్ విచ్చేసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ నేడు పేదోడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేశారని అన్నారు. కృషి చేసిన ఘనత రేవంత్ రెడ్డి గారికి కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. గత పది సంవత్సరాలుగా హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీని తుంగలోకి తొక్కారని ఎద్దేవ చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు, ఈ విధంగా అనేక కార్యక్రమాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దానర పూర్ణ, నాగిశెట్టి రాధాకృష్ణ, ఎస్సీ సెల్ నాయకులు వూరంకి వెంకటేశ్వర్లు నాగభూషణం, గార్ల వెంకన్న, కోలికపొంగు రామారావు, నగర బీసీ సెల్ నాయకులు బండారు శ్రీను, ఏరువా కృష్ణమూర్తి, ఎలగందుల శ్రీను, ఎర్రగుంట ఉదయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ ప్రముఖులు ముదులాగారి ఈశ్వర్ లింగం, రాకొండె కృష్ణ,గోజే వీరన్న, మైనార్టీ నాయకులు ఎస్కే ఖాజా, మహమ్మద్ జానీ, కందికొండ శ్రీను, పెంటి లక్ష్మయ్య, మహిళలు కంబాల అమృత, ఎస్.కె సైదాబీ, చాంద్ బీ, ముంతాజ్, హరిప్రా, నిజాంబీ, పంది ఉమా, పంది రమ్య, డివిజన్ ఆఫీసర్ నిరోష, ఆర్పీలు వసంత, భానుమతి తదితరులు పాల్గొన్నారు.






## ఆగస్టు 2న జాబ్ మేళా

**-జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు**
**-హెచ్ సి ఎల్ టెక్ లో ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**

**ఖమ్మం, విద్యా విభాగం జూలై30, ప్రభాత వార్త :** హెచ్ సి ఎల్ టెక్ ఆధ్వర్యంలో 202324, 202425 విద్యా సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు సాఫ్ట్వేర్ రంగంలో ఐటీ, డిపిఓ ఉద్యోగాల్లో అవకాశం కల్పించడం కోసం ఆగస్టు 2న స్థానిక నయా బజార్ జూనియర్ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి కె. రవిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపిసి, ఎంఇసి, బైపిసి, సిఇసి, హెచ్ఇసి, ఒకేషనల్ గ్రూప్ విద్యార్థులు, 75 శాతం మార్కులు సాధించిన వారు అర్హులని, ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 2న నయాబజార్ జూనియర్ కళాశాలలో ఉ. 9.00 గంటలకు ఎస్ఎస్సి పాస్ మెమో, ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్/ఆన్లైన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ నకలు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్ లతో హాజరుకావాలని ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి అన్నారు.ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం హెచ్ సి ఎల్ ప్రతినిధి ఫోన్ నెంబర్లు 8341405102/7981834205 లను సంప్రదించాలని ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఫార్మా రిటైల్ అవుట్‌లెట్ ప్రారంభించిన మాజీ ఎంపీ నామ

**నాణ్యమైన మందులు అందించాలని పిలుపు**

**ప్రభాతవార్త /ఖమ్మం**

ఖమ్మం నగరం, మయూరి సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలైట్ ఎస్2 ఫార్మా హోల్‌సేల్‌రిటైల్ ఫార్మా అవుట్‌లెట్ ను బుధవారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ లోక్‌సభ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించే సంకల్పంతో ఈ ఫార్మా ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఎలైట్ ఎస్2 ఫార్మా డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ (కెపి) మాట్లాడుతూ కొత్తగా ప్రారంభించిన ఈ ఔషధ షాప్ ద్వారా మూడు రాష్ట్రాల్లో నాణ్యమైన మందులను అందించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కంపెనీలతో భాగస్వామ్యంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవల కొరకు మందులు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ అవుట్‌లెట్‌లో డిస్కౌంట్ మెడిసిన్స్‌తో పాటు, ఆరోగ్య సంబంధిత పరికరాలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా నామ, తాతా మధు, సండ్ర వెంకట వీరయ్య లు షాపులో ఏర్పాటు చేసిన మందుల విభాగాలను పరిశీలించి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎలైట్ ఎస్2 ఫార్మా సిబ్బందితో పాటు బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, నాయకులు మోతారపు సుధాకర్, మోరంపూడి ప్రసాద్ రావు, బత్తుల శ్రీనివాసరావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, ఎదునూరి శ్రీను, బిఆర్ఎస్ యువత భాస్కర్, నాగేశ్వరరావు, షారుక్ లతో ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# మణుగూరులో పర్యటించిన అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్‌శర్మ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 30 ః





మణుగూరు మండలంలో అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్‌శర్మ శిక్షణలో భాగంగా బుధవారం పర్యటించారు. ఆయన మండలంలోని తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, భవితసెంటర్, రైతువేదికతో పాటు పగిడేరు గ్రామంలో జియోథర్మల్ ప్రాజెక్టును పరిశీలించారు. మండలంలోని మండలపరిషత్, రెవెన్యూ, వ్యవసాయ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్య, గిరిజనసంక్షేమం, ఎస్సీ అభివృద్ధి, ఆరోగ్య, మహిళాఅండ్‌శిశుసంక్షేమం, ప్లానింగ్, అటవీ, పరిశ్రమలు, రవాణా వంటి అన్ని డిపార్టుమెంట్ల అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆయాశాఖల అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల అమలుతీరును ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఏడీఏ తాతారావు, ఎంఈవో స్వర్ణజ్యోతి, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం అహ్మదుల్లా, ఏఈవో కొమరం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- డిఎంహెచ్వో డా.జయలక్ష్మి**

**- కరకగూడెం ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ**

కరకగూడెం,ప్రభాతవార్త:



మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్య శాఖ అధికారి డా.జయలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు.ఆస్పత్రిలోని ఫార్మసీ,ప్రాథమిక పరీక్ష గదులను పరిశీలించారు.అటెండెన్స్ రిజిస్టర్ చెక్ చేసి రిజిస్టర్ లో సంతకం చేసిన ప్రకారం వైద్యులు,సిబ్బంది ఉన్నారా ? లేదా ? అని చూశారు.ఆస్పత్రిలో వైద్యసేవల కోసం వచ్చిన గర్భిణీలతో ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే మందులను తెప్పించుకోవాలన్నారు.గర్భిణీల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు.ఆస్పత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అలాగే ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గ్రామాల్లో పర్యటించి జ్వరాలతో బాధపడుతున్న వారి వివరాలు సేకరించి వారికి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మరియు వైద్య సిబ్బంది కొరత ఉందని త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. గ్రామాలలో వైద్య శిబిరం పెట్టిన సమయంలో వైద్యులు కో ఆర్డినేషన్ చేసుకోవాలన్నారు. వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఒక్కనెలలో తొమ్మిది కాంన్పులు చేసినందుకు వైద్యులను సిబ్బందిని అభినందించారు. మండలంలోని ఆర్ఎంపీ వైద్యులు స్థాయికి మించిన వైద్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే వైద్యశాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.కాగా ఇదిలా ఉండగా డిఎంహెచ్ఓ. ఆకస్మిక పర్యటన సందర్భంగా మండల కేంద్రంలోని ఆర్ఎంపీ వైద్యులు తమ వైద్యశాలలను మూసి వేయడం పట్ల చర్చనీయంశంగా మారింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రవితేజ, డిఎంవో ఫెజ్ మొహిద్దిన్, హెచ్ఈఓ పోలెబోయిన క్రిష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**- డిఎంహెచ్వో జయలక్ష్మి**

పినపాక, ప్రభాతవార్త, జూలై 30:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,ఈ నేపథ్యంలో మారుమూల గ్రామాలకు సైతం వైద్య సేవలు అందించే లక్ష్యంగా రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని డిఎంహెచ్వో జయలక్ష్మి ఆదేశించారు. మండలంలో బుధవారం పర్యటించిన డిఎంహెచ్వో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలోని ఫార్మసీ, ప్రాథమిక పరీక్ష గదులను పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసి హాజరు పట్టికలో సంతకం చేసిన ప్రకారం వైద్యులు, సిబ్బంది ఉన్నారా ? లేదా ? అని చూశారు. ఆస్పత్రిలో వైద్యసేవల కోసం వచ్చిన గర్భిణీలతో ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా ముందే ఇండెంట్ చేసి మందులను తెప్పించుకోవాలన్నారు. గర్భిణీల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు.ఆస్పత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గా భవాని, వైద్యులు మధు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లులు ఆన్ లైన్

**- వార్త ఎఫెక్ట్**

అశ్వాపురం(ప్రభాతవార్త):

24.07.2025 తేదీన వార్త దినపత్రిక అధికారులూ .. కరుణించరూ.. అనే శీర్షికన అశ్వాపురం మండలం వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇల్లుల లబ్ధిదారుల ఆవేదనను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఆరోజు హౌసింగ్ ఏఈ ప్రభాతవార్తకు ఇచ్చిన మాట ప్రకారం ఈ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి కలెక్టర్‌కి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన సమస్యకు పరిష్కారం చూపి, ఆఫ్ లైన్ ఉన్న వెంకటాపురంను ఆన్లైన్లో బుధవారం అప్లోడ్ చేయడం జరిగింది. ఇట్టి దానికి ఇందిరమ్మ కమిటీ చైర్మన్ వెంకటాపురం మాజీ ఉపసర్పంచ్ ఎస్.కె అంకుష్ అలీ, లబ్ధిదారులు ప్రభాతవార్తకు కృతజ్ఞతలు తెలియజేశారు.



బుధవారం జరిగిన లబ్ధిదారుల ఆన్లైన్ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు, కార్యదర్శి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 30 ః



మణుగూరు మండలం గుట్టమల్లారం రైతువేదికలో జాతీయప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా బుధవారం రైతులకు శిక్షణ, అవగాహన సదస్సు నిర్వహించారు. మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి కొమరం లక్ష్మణరావు మాట్లాడుతూ.. మల్లారం గ్రామాన్ని ప్రకృతి వ్యవసాయ క్లస్టర్‌గా తీసుకోవడం జరిగిందని ఇందులో భాగంగా 120మంది రైతులను ఎంపికచేసి 50హెక్టార్లలో సేంద్రియ పద్ధతుల్లో ప్రకృతి వ్యవసాయం చేయిస్తున్నట్లు తెలిపారు. భూసార పరీక్షల్లో భాగంగా మట్టి నమూనాలు కూడా సేకరించి విశ్లేషనకు పంపినట్లు ప్రకృతి వ్యవసాయరైతులకు ద్రవజీవామృతం, ఘనజీవామృతం తదితర జీవన ఎరువుల తయారీ, వంటల్లో వాడకంపై అవగాహన కల్పించి శిక్షణనిచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారం ముత్తయ్య, కనితి పాపారావు, కొమరం మధుకిరణ్, కారం రమేష్, కారం మల్లేష్, మహిళారైతులు బుచ్చమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాపిడ్ ఫీవర్ సర్వే

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 30 ః



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఎస్టీకాలనీ, విప్పలగుంపు గ్రామాల్లో ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. తొలుత గ్రామంలో హెల్త్‌క్యాంప్‌లు ఏర్పాటుచేసి రక్తనమూనాలు సేకరించి, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది వీరాస్వామి, రాంప్రసాద్, కృష్ణ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం - ఏటూరునాగారం రహదారిని జాతీయరహదారిగా ప్రకటించాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 30 ః



భద్రాచలం నుంచి ఏటూరునాగారం వరకు ప్రధానరహదారిని జాతీయరహదారిగా ప్రకటించాలని కోరుతూ బీజేపీ పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం భిక్షపతి బుధవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జైల్‌ను సందర్శించిన జడ్జి చంద్రిక

**ఇల్లందు అర్బన్, జులై 30, ప్రభాతవార్త:**

ఇల్లందు సబ్ జైల్ ను ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి బుధవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించిన అనంతరం మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయా ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరిండెంట్ ఎన్. చంద్రశేఖర్, హెడ్ వార్డెన్ భుజరంగరాజు, సబ్ జైల్ సిబ్బంది కె.



శ్రీనివాస్, భాస్కర్, లీగల్ ఎయిడ్ న్యాయవాది కీర్తి కార్తీక్ పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## వ్యాసరచనలో మాస్టర్ మైండ్స్ విద్యార్థుల ప్రతిభ

**ఇల్లందుటౌన్, జులై 30, ప్రభాతవార్త:**

ఇల్లందు డివిజన్ స్థాయి ప్రైవేట్ స్కూల్స్ ఆధ్వర్యంలో జరిగిన వ్యాసరచన (ఎఫెక్ట్ అఫ్ డ్రగ్స్ ఆన్ స్టూడెంట్స్) పోటీలలో నెంబర్ 2 బస్తీ మాస్టర్ మైండ్స్ స్కూల్ విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టాప్ 10 స్థానాల్లో 3 బహుమతులను గెలుచుకోవడం సంతోషకరమన్నారు. విద్యార్థులను యంఈఓ ఉమాశంకర్, మున్సిపల్ మాజీ చైర్మన్, ట్రస్మా రాష్ట్ర నాయకుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ప్రైవేట్ స్కూల్స్ జిల్లా అధ్యక్షులు



కాంతారావు, ట్రస్మా నాయకులు తుమ్మలపల్లి ప్రసాద్, ప్రిన్సిపాల్ రామకృష్ణలు అభినందించారు.

## బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్: బిజెపి చీఫ్ రామచంద్రరావు

**ఇల్లందు, జులై 30, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 రిజర్వేషన్ల ఇస్తామన్న పేరుతో వారిని మోసం చేస్తున్నదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు ఆరోపించారు. పట్టణంలోని ఇల్లందులపాడు వద్ద బిజెపి నేత సేనాపతి మురళీకృష్ణ ఇంట్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో బిఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ వ్యవహరిస్తుందని విమర్శించారు. బీసీలకు బిజెపి పెద్దపీట వేస్తున్నద న్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రాజకీయ లబ్ది కోసమే తప్ప మరొకటి కాదన్నారు. 42 శాతం రిజర్వేషన్లలో ముస్లింలకు 10 శాతం ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు. ఈ వైఖరి వలన బీసీలకు తీవ్ర అన్యా యం జరిగే ప్రమాదం ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకం అనేది పూర్తిగా అవాస్తవమన్నారు. గత ప్రభుత్వం బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, ఆ అంశం కోర్టు పరిధిలో ఉందని 28 శాతానికి కుదించిన మాట వాస్తవం కాదా అన్నారు. దేశం కోసం బిజెపి ఉంటే కాంగ్రెస్, బిఆర్ఎస్ లు దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారన్నారు. ఇల్లందు నియోజకవర్గంతో పాటు మహబూబాబాద్ జిల్లాకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంతో పాటు ఇల్లందు ఎమ్మెల్యే, ఇల్లందు మున్సిపాలిటీలో బిజెపికి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. సుదీర్ఘ చరిత్ర ఉన్న ఇల్లందులో పరిశ్రమలు లేక నిరుద్యోగులకు ఉపాధి దొరికే పరిస్థితి లేదన్నారు. తాను గతంలో ప్రెస్ కౌన్సిల్ సభ్యునిగా పని చేశానని జర్నలిస్టులకు రక్షణ, రైల్వే పాసుల గురించి సంబంధిత మంత్రులు, అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ నుండి బిజెపి లోకి త్వరలో భారీ చేరికలు ఉంటాయన్నారు. బిజెపి నేత, మాజీ ఎంపీ సీతారాం నాయక్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గానికి సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు రాకుండా ప్రస్తుత మంత్రి తుమ్మల నాగేశ్వరావు అడ్డుపడ్డాడని ఆరోపించారు. ప్రభుత్వ సహకారంతోనే కొత్తగూడెం ఎయిర్ పోర్ట్ తీసుకురావడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, వారి కోరిక త్వరలో నెరవేరుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నాయకులు రామచందర్ నాయక్, విమల్ కుమార్ జైన్, సుచిత్ర పాసి, బాలగాని గోపికృష్ణ గౌడ్, మావునూరి మాధవ్, మిరియాల వెంకటేశ్వర్లు, సేనాపతి మురళీకృష్ణ, భట్టు రమేష్, దోమల మహేష్, శివకుమార్ ఖండేల్ వాల్, పుణ్యా నాయక్, రజత్ కోరి, నరసింహారెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రింగ్ మోంటెన్ సైజు తగ్గించాలి..

**ఇల్లందు టౌన్, జులై 30, ప్రభాతవార్త:**

మండలంలోని సుభాష్ నగర్ సెంటర్లో ఉన్న రింగ్ మోంటెన్ సైజును తగ్గించాలని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈసం నరసింహారావు ఆర్ అండ్ బి అధికారులను కోరారు. బుధవారం రింగ్ మోంటెన్ ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడాడు. సుభాష్ నగర్ సెంటర్లో రింగ్ మోంటెన్ సైజు పెద్దగా ఉండడం వల్ల లారీలు బస్సులు క్రాస్ అయ్యే సమయంలో దానిని ఢీ కొంటున్నాయన్నారు. దానివలన పగిలిపోయిన బండరాలన్నీ రోడ్డు మీద పడిపోయి వాహనదారులకు, ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. అంత సైజు ఉండడం మూలంగా పలు



సందర్భాల్లో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని, దానిని తొలగించి సైజు తగ్గించి నిర్మించాలని కోరారు.

## బంజారాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

- ఎస్టీ జాబితా నుండి బంజారాలను తొలగించేందుకు కుట్ర ..
- భద్రాచలం ఎమ్మెల్యేను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి
- బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీనాయక్

**లక్ష్మీదేవిపల్లి, జూలై 30 - ప్రభాతవార్త:**

బంజారాల సంక్షేమం కోసం పాటు పడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో గాంధీ నాయక్ మాట్లాడుతూ ఎస్టీ జాబితాలో నుండి బంజారాలను తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని, దీనిని బంజారాలంతా ఐక్యమై తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్‌కు ఓటేసిన బంజారాలపై భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కేసులు పెట్టించడం విచారకరమన్నారు. కాంగ్రెస్ గెలుపుకు కృషి చేసిన బంజారాలపై కేసులు పెట్టించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో బంజారాలను ఓటు వేయమని అడిగిన కాంగ్రెస్ అభ్యర్థులు




అధికారంలోకి వచ్చిన తర్వాత బంజారాలను విస్మరించడం అత్యంత బాధాకరమన్నారు. లగచర్ల భూముల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం బంజారాలపై ఉక్కుపాదం మోపి ప్రయత్నం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బంజారాలపై కాంగ్రెస్ ఇన్ని కుట్ర చేస్తున్న కొందరు బంజారా కాంగ్రెస్ పెద్దలు, నాయకులు నోరు విప్పకుండా అదే పార్టీలో ఉండడం సిగ్గుచేటు అన్నారు. బంజారాలపై జరుగుతున్న కుట్రలను గమనించి కాంగ్రెసులో ఉన్నవారు. పార్టీని వీడి బయటకు రావాలని సూచించారు. బంజారాల ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలే... కాంగ్రెస్ లో ఉన్న బంజారాల ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి మాలోత్ గాంధీ నాయక్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బంజారా ఓట్లు ఎంతో కీలకంగా మారాయని ఈ విషయాన్ని గమనించి తమ కులస్తులైన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకుందాం

- మిలియన్ మొక్కల లక్ష్యాన్ని సంస్థ నిర్దేశించుకోవడం అభినందనీయం
- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

**కొత్తగూడెం టౌన్, జులై 30 - ప్రభాతవార్త:**

పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకు మొక్కలు విరివిగా నాటడం వల్ల ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవచ్చని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని ఎస్ సి బి నగర్ మోడ్రన్ ఇక్రా పాఠశాలలో చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సంస్థ చేపట్టిన మిలియన్మొక్కల పంపిణి కార్యక్రమాన్ని బుధవారం సాబీర్ పాషా ప్రారంభించి మాట్లాడారు. వాతావరణంలో వస్తున్న పెను మార్పులకు కారణం సమతుల్యత




లోపించడమే నన్నారు. జీవకోటి మనుగడకు మొక్కలు ప్రధానమని ప్రతి ఒక్కరు మొక్కలను నాటడంతోపాటు పరిరక్షించాలని సూచించారు. చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సంస్థ మిలియన్ మొక్కలు పంపేందుకు, నాటేందుకు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఈ సంస్థను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో చంద్రగిరి శ్రీనివాసరావు, ఎస్ కె ఫహీమ్, ప్రిన్సిపాల్ బాసిత్, మొక్కల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల గొయ్యి...

**దమ్మపేట రూరల్ జూలై 30 ప్రభాతవార్త:**



ఇది మండల కేంద్రం నుండి పాల్వంచ వెళ్లే ప్రధాన రహదారి. గత కొంతకాలం క్రితం జయలక్ష్మి థియేటర్ వద్ద ప్రధాన రహదారిపై నీరు రోడ్డు పైకి ఉబికి వస్తున్నాడంతో ఆర్ అండ్ బి అధికారులు రోడ్డును తవ్వి కొత్తగా సిమెంట్ రోడ్డును ఏర్పాటు చేశారు. తారు రోడ్డుకు సిమెంట్ రోడ్డు సరిగా కలవకపోవడంతో వర్షానికి రోడ్డుపై పెద్ద గొయ్యి ఏర్పడింది. వాహనదారులకు రహదారిపై రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. రాత్రి వేళల్లో ప్రమాదకరంగా మారింది. ప్రమాదాలు జరగకుండా ఆర్ అండ్ బి అధికారులు రోడ్డుపై గొయ్యి పూడ్చడానికి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.




# దుర్గంగొల్లగూడెం పాఠశాలను తనిఖీ చేసిన ఐటిడిఎ పిఓ

## - మధ్యాహ్నభోజనం పరిశీలన

**దమ్మపేట, జూలై 30 ప్రభాతవార్త:**

భద్రాచలం ఐటిడిఎ పిఓ రాహుల్ బుధవారం మండలంలోని దుర్గం గొల్లగూడెం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా పాఠశాలను పరిశీలించిన పిఓ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొని భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కిచెన్, డార్మిటరీ, తరగతి గదులు, శుభ్రత పరిస్థితులు మొద్దలైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో పిఓ మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థుల నైతిక విలువలు, ఉత్సాహం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణ పట్ల మంచి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించి స్వయంగా మామిడి మొక్కను నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. "పచ్చదనం ఉన్న ప్రపంచమే భవిష్యత్ తరాల జీవనదార్ధి అనే సందేశాన్ని అందిస్తూ, విద్యార్థులను మొక్కలు నాటే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ, ఎటిడిఓ చంద్రమోహన్, ఎసిఎంఓ రమేష్, హెచ్ఎం, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులకు పిఆర్సి అమలు చేయాలి

**అశ్వారావుపేట రూరల్, జూలై 30 ప్రభాతవార్త:**

పీఆర్సీ అమలు గడువు దాటి రెండు సంవత్సరాలు గడిచినందున వెంటనే 2023 జూలై 1 నుండి పీఆర్సీ అమలు చేయాలని, 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పదవీవిరమణ అనంతర ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. బుధవారం అశ్వారావుపేట మండలం నారాయణపురం ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు రామడుగు పద్మావతి ఉద్యోగ విరమణ అభినందన సభ హింది బోధకులు సాయిబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వీడ్కోలు సభకు ముఖ్య అతిథిగా హాజరైన చావ రవి మాట్లాడుతూ పద్మావతి 39 సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేశారని, పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి కృషి చేశారని, నూతన ఉపాధ్యాయులు పద్మావతిని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం ప్రమాదంలో ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని, ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఊరి బడిని కాపాడుకోవాల్సిన అవసరం సమాజానికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట,చుంచు పల్లి ఎంఈఓ లు పి ప్రసాదరావు, కే.లక్ష్మి, పి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఐఐటికి ఎంపికైన విద్యార్థినిని సన్మానించిన ఐటిడిఎ పిఓ

**దమ్మపేట, జూలై 30 ప్రభాతవార్త:**



దమ్మపేట మండల పరిధిలోని అంకంపాలెం ఆశ్రమ పాఠశాల టెన్త్‌లో 100శాతం ఉత్తీర్ణతతో మండలంలోని ప్రైవేటు పాఠశాల విద్యార్థులను అధిగమించి అత్యధిక మార్కులు సంపాదించి రాష్ట్రస్థాయిలో వేదికయింది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పోటీపడే బాసర ఐఐటీకి అంకంపాలెం ఆశ్రమ పాఠశాల విద్యార్థిని కావ్య ఐఐటీలో సీటు సంపాదించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓ రాహుల్ అంకంపాలెం ఆశ్రమ పాఠశాల విద్యార్థినికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి ఆశ్రమ పాఠశాలలో చదివి పదవ తరగతి ఉత్తమ ఫలితాలతో పాటు ఐఐటీకి సెలెక్ట్ అవడం చాలా సంతోషకరమని అన్నారు. కావ్య కు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, రెండు సంవత్సరాలలో ఆ విద్యార్థినికి లాప్టాప్ ఇస్తానని విద్యార్థినికి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడీ మణెమ్మ, ఎటిడిఓ చంద్రమోహన్, ప్రధానోపాధ్యాయురాలు శారద, వార్డెన్ నాగమణి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

## - లబ్ధిదారులకు ఇందిరమ్మ హక్కుపత్రాలు

**అశ్వారావుపేట రూరల్, జూలై 30 ప్రభాతవార్త:**



స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం అశ్వారావుపేట మండలంలో విస్తృత పర్యటన చేశారు. ముందుగా మామిళ్ళవారిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల ఆర్థిక చేయూతతో నెలకొల్పబడిన పాఠశాల గ్రంథాలయాన్ని ప్రారంభించి ఉపాధ్యాయులను అభినందించారు. స్థానిక గ్రామస్తులను విద్యావంతులను ఉద్యోగులను ఎమ్మెల్యే ప్రతిష్టాత్మకంగా విద్యాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన నేను సైతం విద్యాభివృద్ధికి చేయూత కార్యక్రమంలో భాగస్వామ్యమై వారి వారి సొంత గ్రామాలలో ఉన్న పాఠశాలల అభివృద్ధి విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేసే కార్యక్రమాలకు చేయూతనివ్వాలన్నారు. అనంతరం కొండతోగు మారుమూల గిరిజన గ్రామాన్ని సందర్శించి నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్‌తో కలిసి ప్రారంభించారు. మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు ఆకాంక్ష మేళ వోకల్ ఫర్ లోకల్ ఆకాంక్షిత జిల్లా కార్యక్రమం స్వయం సహాయక సంఘం మహిళలచే తయారు చేయబడిన ఉత్పత్తుల ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ క్యాంపు కార్యాలయం నందు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల హక్కు పట్టాలను లబ్ధిదారులకు అందించారు. శ్రీ శ్రీ కళ్యాణ మండపం నందు కలకోటి వారి నిశ్చయ తాంబూలాల వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పేరాయిగూడెం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన నార్లపాటి సూరిబాబు భౌతిక కాయాన్ని సందర్శించి ఘననివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రమేష్, తుమ్మా రాంబాబు, సుంకవల్లి వీరభద్ర రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

## - మండల పర్యటనలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**అశ్వారావుపేట రూరల్, జూలై 30 ప్రభాతవార్త:**

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ నాయకులు సిద్ధం కావాలని అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలో పర్యటించిన ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గుమ్మడివల్లిలో పెద్దవాగు సంభాషణ రైతులు తేవడంతో మెచ్చా మాట్లాడుతూ పెద్దవాగు ప్రాజెక్ట్ తెగి ఏడాది అవుతున్నా ఈ చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి కదలిక లేదని తెగిన మరుసటి రోజు అధికారంలో ఉన్న స్థానిక నాయకులు, మంత్రులు వచ్చి హడావిడి చేసి ఏడాదిలోపు పనులు పూర్తి చేసి అప్పజెప్తామని మాటలు చెప్పి మాయమయిపోయారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవ్వాలని ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం మీద అసంతృప్తిగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ వారు కనీసం ఓటు అడిగే పరిస్థితి కూడా లేదని అన్నారు. గెలిచి 18నెల్లలైనా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని గత 10సంలో రైతులు ఎప్పుడూ రోడ్డపై క్యూలో నిలబడకుండా కెసిఆర్ పరిపాలిస్తే ఈ చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులను మళ్ళీ రోడ్డు మీద నిలబడేలా చేసిందని ఆ నాటి రోజులు నిజంగానే కాంగ్రెస్ తెచ్చిందని ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీనీ గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, సంక ప్రసాద్, ఉస్మాన్, నారం రాజ్ శేఖర్, ఆసిఫ్, చందా లక్ష్మీ నరసయ్య, గోపి, కుమార్ స్వామి, రాంబాబు, మద్దాల రమణయ్య, నాగయ్య, సూర్య, మణికంఠ నల్లపు చందర్ రావు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ కులాన్ని కించపరిస్తే కేటీఆర్‌కు గుణపాఠం తప్పదు

## - కమ్మ సంఘం నాయకులు

**దమ్మపేట రూరల్ జూలై 30 ప్రభాతవార్త :**

కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలని కమ్మ కులాన్ని విమర్శిస్తే తగిన గుణపాఠం చెబుతామని దమ్మపేట మండల కమ్మ సంఘ నాయకులు హెచ్చరించారు. బుధవారం కమ్మ కులం పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై సంఘ నాయకులు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమ్మ సంఘం అధ్యక్షులు పోతినేని వెంకటరావు మాట్లాడుతూ కమ్మ కులాన్ని విమర్శిస్తూ మాట్లాడిన కేటీఆర్ కు తగిన గుణపాఠం చెబుతామని, బిఆర్ఎస్ లో కమ్మ నాయకులను ఎలా చేర్చుకున్నారని ఆరోజు అవసరపడిన కమ్మ కులం ఈరోజు ఎందుకు విషం చిమ్ముతున్నారని నిలదీశారు. రానున్న కాలంలో కమ్మ కులస్తులందరూ బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో కమ్మ సంఘ గౌరవ అధ్యక్షులు గడ్డిపాటి సత్యం, పెనికిలపాటి కృష్ణయ్య, ట్రెజరర్ యలకుర్తి కిషోర్ కుమార్, అల్లాడ అప్పారావు, బొల్ల మోహన్ రావు,కుకలకుంట మాధవరావు, పెనికిలపాటి హరి నాయుడు, తూమటి మల్లేశ్వరావు, ఈలప్రోలు, కిషోర్ బాబు, కొంక శ్రీనివాసరావు, మల్లంపల్లి కృష్ణారావు, పారుపల్లి భద్రం తదితరులు పాల్గొన్నారు.



# దహనం చేసేందుకు పొలాలు దాటివెళుతున్న దళితులు

తల్లాడ, జులై 30, ప్రభాతవార్త:



మండల పరిధిలోని బాలపేట గ్రామంలో దళితలకు స్మశాన వాటిక లేకపోవడంతో మృతదేహాన్ని మంచం మీద పొలాలు దాటుకుంటూ స్మశాన వాటికకు దహనం చేయడం కోసం తీసుకువెళుతున్నారు. బాలపేటలో ప్రత్యేకంగా దళితులకు స్మశాన వాటిక లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నామని దళితులు వాపోయారు. బుధవారం ఓ వ్యక్తి మరణించడంతో వరి పొలంలో దుక్కి దున్ని నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉండటంతో రహదారి సౌకర్యం లేకపోవడంతో పొలంలో నుండే మృతదేహాన్ని దహన సంస్కారాలకు తీసుకెళ్ళాల్సి వచ్చిందని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, తహశీల్దార్లు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతున్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# చంద్రబాబు, నితీష్‌కుమార్ దయతో కేంద్రంలో ప్రభుత్వం కులుకుతోంది

**- సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు తమ్మినేని వీరభద్రం**

తల్లాడ, జులై 30, ప్రభాతవార్త :





బిజెపికి అధికారం నుండి దూరం చేసేందుకు ఐక్యంగా పోరాడటంతో 62 పార్లమెంట్ సీట్లు తగ్గించగలిగామని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. స్థానిక జిఎన్ఆర్ గార్డెన్‌లో సత్తుపల్లి డివిజన్ కమిటి ప్లీనరీ సమావేశంలో మోరంపూడి పాండు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, నితిష్ కుమార్ సహకారంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకుని దుర్మార్గపు పాలన చేస్తుందని విమర్శించారు. బ్రిటీష్ వ్యాపార ఒప్పందంతో భారతదేశంలో తయారైన ఉత్పత్తులను తీవ్ర నష్టం చేస్తూ సుంకం లేని ఉత్పత్తులను మన దేశంలోకి తీసుకువచ్చి దివాళ కోరు విధానాలకు తెరతీస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించి ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురిచేసేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని లేకుంటే ఈ ఏడాది కూడా మిర్చి రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు పథకాలను ప్రారంభించి కాలయాపన చేస్తున్నారని, అభివృద్ధి కార్యక్రమాలకు సక్రమంగా నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చలమాల విఠల్‌రావు, డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, జాజిరి శ్రీనివాసరావు, మాదాల వెంకటేశ్వరరావు, తన్నీరు కృష్ణార్జునరావు, శీలం ఫకీరమ్మ, తమ్మిశెట్టి నాగమణి పాల్గొన్నారు.

# గుండ్ల కుటుంబాన్ని పరామర్శించిన తమ్మినేని

తల్లాడ, జులై 30, ప్రభాతవార్త:



ఇటీవల షెటిల్ ఆడుతూ గుండెపోటుతో మృతిచెందిన యువకుడు గుండ్ల రాజేష్ కుటుంబాన్ని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు పరామర్శించారు. బుధవారం గుండ్ల వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాకేష్ మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుంటుండగా సోషల్ మీడియాలో షెటిల్ ఆడుతూ కుప్పకూలి పోయిన దృశ్యాన్ని చూపించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని తమ్మినేని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, ఇజ్జగాని గోవిందరావు, పెరిక నాగేశ్వరరావు, బొడ్డు కృష్ణ తదితరులున్నారు.

# విష జ్వరాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి.!

**- గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి..!**

**- పారిశుద్ధ్యానికి నిధులు కేటాయించాలి**

**- సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

వైరా జులై 30 ప్రభాతవార్త:



వైరా మండలంలో వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో వేగంగా విస్తరిస్తున్న విష జ్వరాలను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని,ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించడంతోపాటు వైద్య శిబిరాలు నిర్వహించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. అశుద్ధ నీటి నిల్వలు, మురుగునీటి ప్రవాహం,చెత్త బస్తీల అభివృద్ధి లోపం వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు విస్తరిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు తీవ్రమైన అనారోగ్యానికి గురవుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆరోగ్య రక్షణకు ముందు చర్యలు తీసుకోవాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతంతో పాటు, ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించి, ప్రజలకు అవసరమైన మందులు, పరీక్షలు, వైద్య సలహాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఆరోగ్య సిబ్బందిని గ్రామాలలో ఏర్పాటు చేసి, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయరాదు"ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం స్పష్టం చేశారు.

# గోపిశెట్టిని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

తల్లాడ, జులై 30, ప్రభాతవార్త :



ఇటీవల హైద్రాబాద్‌లో వైద్యం చేయించుకుని ఇంటికి చేరుకున్న గోపిశెట్టి వెంకటేశ్వర్లును బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా గోపిశెట్టి యోగ క్షేమాన్ని మాజీ ఎంపిపి దొడ్డా శ్రీను, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి. వెంకటలాల్, జీవీఆర్, లయన్స్ క్లబ్ చైర్మన్ కోడూరి నాగేశ్వరరావు, కటికి వెంకటేశ్వర్లు, రాజశేఖర్‌రెడ్డి, కెవి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన వురిమెళ్ల రవికుమార్

**- రవికుమార్ సేవలు అందరికీ స్ఫూర్తిదాయకం**

**- సాంప్రదాయ బద్ధంగా వీడ్కోలు పలికిన విద్యార్థులు**

కామేపల్లి,జూలై 30 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం గోవింద్రాల పంచాయతీ పరిధిలోని మంగలి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వురిమెళ్ళ రవికుమార్ బాధ్యతాయుతంగా సమర్థవంతంగా విధులు నిర్వహించి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారని గోవింద్రాల కాంప్లెక్స్ హెచ్ఎం బుగ్గినేని నాగేశ్వరరావు, మాజీ కాంప్లెక్స్ హెచ్ఎం జెట్టి రాంబాబు అన్నారు .వురిమెళ్ళ రవికుమార్ ఉద్యోగ విరమణను పురస్కరించుకొని బుధవారం గోవింద్రాల ప్రభు త్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిం చిన సన్మాన మహోత్స వ కార్యక్రమంలో వారు రవికుమార్ పద్మ దంపతులను ఘనంగా హెచ్ ఎంలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసించారు. రవికు మార్ సమగ్ర విద్యాభివృద్ధికి, విద్యార్థులకు నాణ్యమైన బోధన, పాఠశాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో విశేష కృషి చేశారని పేర్కొన్నారు. అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి సమాజంలో గౌరవప్రదమైనదన్నారు. చేసే పనిని బట్టే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. రవికుమార్ 27 సంవత్సరాల సర్వీస్ కాలంలో ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులను ఉత్తమ పౌరులు తీర్చిదిద్దారని, వారు ఉద్యోగ పదవీ విరమణ పొందడం విద్యాశాఖకు ఒక తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు మందా రాములు, రంగారావు, ఎం.నరసింహారావు, దేవాసింగ్, ఎం.హరీష్, ఎం.నారాయణ, కే.కుమారస్వామికృష్ణ వేణి, ఎం.ఆంథోని, గుమ్మడి సమ్మయ్య, గోవింద్రాల కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ జి.లింగనాయక్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు నాగేశ్వర రావు, తోటమళ్ళ పవన్, సీతారాం, టి.వెంకన్న, సీతారామారావు, సత్యం, నాగయ్య, మాలిక తదితరులు పాల్గొని రవికుమార్‌ను ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసించడం జరి గింది.



# ఆధునిక సాంకేతికను యువత సద్వినియోగం చేసుకోవాలి

తల్లాడ, జులై 30, ప్రభాతవార్త

ఆధునిక సాంకేతికను యువత సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని శిక్షణ ఎస్సై వెంకటేష్ పిలుపునిచ్చారు. స్థానిక వాలీబాల్ ప్రాంగణంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలని, సాంకేతికత పెరుగుతుండటంతో అత్యుత్సాహంగా వస్తున్న లింక్‌లను ఓపెన్ చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన పథకం నిధులు విడుదల

*కల్లూరు, జులై 30, ప్రభాతవార్త:*

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం నిధులయ్యాయి. నిధులను విడుదల చేస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పథకం కింద ఒకటి నుండి ఎనిమిదో తరగతి విద్యార్థులకు వంట ఖర్చులు, వంట సహాయకుల గౌరవ వేతనం కోసం నిధుల మొత్తాన్ని విడుదల చేశారు. విడుదల చేసిన మొత్తం నిధులు రూ. 51,78,88,960. ఈ ఏడాది ఏప్రిల్, జూన్ వరకు ఒక్కో జిల్లాకు రూ.1000 చొప్పున మంజూరు చేసింది.






## మంత్రులు ప్రభాకర్, కోమటిరెడ్డిలను కలిసిన ఎమ్మెల్యే

**- నియోజకవర్గ అభివృద్ధి పనులు**

**పనులుపై సమీక్షించిన ఎమ్మెల్యే**

*సత్తుపల్లి జూలై 30 ప్రభాతవార్త :*





తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అదులూరి లక్ష్మణ్ కుమార్ లను, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఏ అనిల్ కుమార్ లను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో బుధవారం కలిశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి మంత్రులకు వివరించారు. నియోజకవర్గంలో పలు మండలాల్లో ప్రజలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేయాల్సిందిగా మంత్రులు దృష్టికి ఎమ్మెల్యే దంపతులు తీసుకొచ్చారు. నియోజకవర్గంలోని పెనుబల్లి కల్లూరు మండలాల్లో నూతనంగా బీసీ బాలికల కోసం హాస్టల్ ఏర్పాటు చేయాలని, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే కల్లూరులో బీసీ కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయాలని, సత్తుపల్లి పెనువెల్లి ఆర్టీసీ బస్టాండ్లలో నూతనంగా టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, ఎప్పుడో నిర్మించినటువంటి ఈ బస్టాండ్లను ఆధునీకరణ చేయాలని తదితర విషయాలను మంత్రి పొన్నం ప్రభాకర్కు లిఖితపూర్వకంగా ఎమ్మెల్యే దంపతులు వినతిపత్రం అందించారు. నియోజకవర్గంలో పలు మండలాల్లో రోడ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దంపతులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వివరించారు. ఎమ్మెల్యే దంపతులు ఇచ్చినటువంటి పనులు విషయంలో మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## పలు కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు..

**- ఆర్థిక సాయం అందించిన మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు**

*కల్లూరు, జులై 30, ప్రభాతవార్త:*



కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల కాలంలో అనారోగ్యనికి గురైన కుటుంబ సభ్యులను బుధవారం మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు పరామర్శించి తగు ఆర్థిక సహాయం అందించారు. ముందుగా కల్లూరు శాంతినగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఖమ్మంపాటి నాగేశ్వరావు ఇటీవల క్రింద జారిపడి వెన్నుముకకు ఆపరేషన్ చేపించుకొని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నఆయన్ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించి, ధైర్యం చెప్పారు, అదే విధంగాకల్లూరు ఏకలవ్య నగర్ కు చెందిన బాలసాని యశ్వంత్ (5) అనారోగ్యంతో మృతి చెందడంతో బాబు చిత్రపటానికి నివాళులర్పించి తండ్రి సాయి కు ఆర్థిక సాయం అందించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చిన్న కోతమిల్లు ఏరియాకు చెందిన రామడుగు రామాచారి ఇటీవల మోకాలు కు ఆపరేషన్ చేపించుకోగా ఆయనను పరామర్శించి, ధైర్యం చెప్పి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## బాలికల హాస్టల్‌ను తనిఖీ చేసిన తహశీల్దార్

*పెనుబల్లి, జులై 30, ప్రభాతవార్త:*

పెనుబల్లి మండల కేంద్రం లోని బాలికల హాస్టల్ ను బుధవారం తహశీల్దార్ యస్ వి నారాయణ మూర్తి తనిఖీ చేశారు. హాస్టల్ లో ఎంతమంది బాలికలు ఉన్నారు, సమస్య లు ఉన్నాయా అని వార్డెన్ తిరుపతమ్మ ను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లో మొత్తం 115 మంది ఉన్నట్లు వార్డెన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థునుల వసతి, భోజనం, బాత్రుమ్ లు పరిశీంచారు.వర్షాకాలం కావటం తో సీజనల్ వ్యాదులు శోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యం గా అనునిత్యం భద్రత కల్పించాలని అన్నారు. కష్ట పడి చదువుకుని ఉన్నత చదువులు చదివి మంచి పేరు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ



కార్యక్రమంలో ఆర్ ఐ సకృ, సిబ్బంది నాగమణి, రాధా, మోలాలి ఉన్నారు.

## దినేష్ దశదినకర్మకు హాజరైన ఏఎంసి చైర్మన్...

*సత్తుపల్లి జులై 30 ప్రభాతవార్త :*

సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పామర్తి లక్ష్మి కుమారుడు పామర్తి సాయి దినేష్ ఇటీవల మృతి చెందారు. ఆయన దశదిన కర్మలు సత్తుపల్లి లో బుధవారం జరగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది హాజరై దినేష్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దినేష్ తల్లిదండ్రులకు భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు వెల్ది జగన్మోహన్రావు, మార్కెట్ కమిటీ సిబ్బంది కోరుకున్నారు.



## సిపిఐ, ఏఐటియుసి వినతితో బస్ సౌకర్యం

*కల్లూరు, జులై 30, ప్రభాతవార్త:*



కల్లూరు లోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల పాఠశాల విద్యార్థుల సౌకర్యం కొరకు సిపిఐ దామాల దయాకర్ రావు, ఏఐటియుసి వేము రాంబాబు లు ఎమ్మెల్యే మట్టా రాగమయి కు ప్రజావాణిలో తెలియపరచగా స్పందించిన ఎమ్మెల్యే మధిర డిపో మేనేజర్ కు తెలియపరచగా స్పందించిన డిపో మేనేజర్ ఉదయం 9 గంటలు సమయం సాయంత్రం 4 గంటల సమయంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్య ఏర్పాటుతో విద్యార్థులు సిపిఐ, ఏఐటియుసి వారికి, ఎమ్మెల్యేకు విద్యార్థులు ఉపాధ్యాయులు ధన్యవాదములు తెలిపారు. బస్టాండ్ అటు బడులు ఇటు విషయమై తెలియపరచడంతోనే స్పందించిన ఎమ్మెల్యేకు అధికారులకు విద్యార్థిని విద్యార్థులు సిపిఐ ఏఐటీయూసీ వారు ధన్యవాదములు తెలిపారు.

## చలో కలెక్టరేట్ ఆగస్టు 5న ఉపాధ్యాయుల ధర్నా

**- ఉపాధ్యాయుల హక్కుల కోసం ఉద్యమాలే మార్గం**

*ఆళ్లపల్లి జూలై 30 ప్రభాతవార్త:*



ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం ఆందోళనలు ఉద్యమ కార్యక్రమాలు మార్గమే తప్ప మరొక మార్గం లేదని ఆగస్టు5న కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా చేయక తప్పదని బుధవారం టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి విద్యారంగ సమస్యలు అనేక రకాలు ఉన్న ఆ సమస్యలు పట్టించుకోకపోవడం ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తించడం కళ్ళకు కట్టినట్లుగా కనపడుతుందని ఉపాధ్యాయ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారు ప్రభుత్వం పై మండిపడ్డారు ఉపాధ్యాయ విద్య రంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యు ఎస్ పి సి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను ఉపాధ్యాయులు అధిక సంఖ్యలోహాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.విద్యారంగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పిఆర్సి ప్రకటించి అమలు చేయాలని పెండింగ్ డిఏలు వెంటనే చెల్లించే విధంగా చూడాలని సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులు అందరినీ వారి వారి సొంత జిల్లాలకు పంపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వారన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో 25న సవరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు వేతనం చెల్లించాలని టైం స్కేల్ వివిధ గురుకులాలలో నిధులు నిర్వహిస్తున్న గెస్ట్ పార్ట్ టైం అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీసం వేతనం ఇవ్వాలని నూతన జిల్లాలకు డిఇఓ పోస్టులను ప్రతి రెవిన్యూ డివిజన్ కు డిప్యూటీ ఈఓ ను ఏర్పాటు చేయాలని నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలని మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఈ సమస్యలపై ఆగస్టు5 ఉపాధ్యాయులు అందరూ పాల్గొని కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నాకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మా ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించే వరకు ఉద్యమాలు ఆగమని పోరాటాల కైనా సిద్ధమని ఇకనైనా ప్రభుత్వం పట్టించుకోని మా సమస్యలను మా హక్కులను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందండి

**- ప్రభుత్వ సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి**

**- కూసుమంచి ఏడీఏ సతీష్ వెల్లడి**



**నేలకొండపల్లి, జూలై 30 ప్రభాతవార్త :**

ఆయిల్ ఫామ్ పంటల సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో రైతులు మంచి దిగుబడులు సాధించి అధిక లాభాలు పొందాలని కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ వెల్లడించారు. బుధవారం పైనంపల్లి గ్రామం నందు రైతు ఓరుగంటి నారాయణకు చెందిన ఎనిమిది ఎకరాలలో సాగుచేసిన ఆయిల్ ఫామ్ పంటను ఆయన సందర్శించి పరిశీలించారు. ఆయిల్ ఫామ్ పంట సాగు పరిస్థితి అంతర్ పంటల సేద్యంపై రైతు అనుభవాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ ఫామ్ పంట సాగు పై రైతు చూపిస్తున్న శ్రద్ధ, మక్కువను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఏడీఏ సతీష్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతులకు ప్రభుత్వం అనేక రకాలుగా ప్రోత్సాహాలను అందిస్తున్నదని ఆయన చెప్పారు. ఎకరానికి ఎస్సీ, ఎస్టీ రైతులకు పూర్తి సబ్సిడీతో అవసరమైన మొక్కలను అందచేస్తున్నారని ఆయన చెప్పారు. బీసీ, ఓసీలకు 90 శాతంపై మొక్కలను అంద చేస్తున్నారని ఆయన అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ పైపులను కూడా సబ్సిడీపై అందజేస్తున్నారని ఆయన చెప్పారు. మొక్కలు నాటిన నుండి నాలుగేళ్లపాటు ఎకరానికి 4 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు అంతర్ పంటలను కూడా సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చునని అన్నారు. ఒక్కసారి నాటిన ఆయిల్ ఫామ్ పంట 30 ఏళ్ల పాటు కొనసాగుతూ తక్కువ పెట్టుబడితో మంచి లాభాలు సాధించవచ్చునని చెప్పారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించే ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి ఎం రాధ, ఏఈఓ ఎం దుర్గాభవాని, రైతులు ఎడవల్లి సైదులు, వేనేపల్లి నాగేశ్వరరావు, మారగాని పద్మారావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను కంటికి రెప్పలా సంరక్షించాలి: ఎంపీడీఓ షేక్ సిలార్ సాహెబ్..

**- సమీకృత గిరిజన బాలికల వసతి గృహం ఆకస్మిక తనిఖీ.!**

**- రికార్డుల నిర్వహణపై అసహనం వ్యక్తం చేసిన ఎంపీడీఓ**



**తిరుమలాయపాలెం, జూలై 30(ప్రభాతవార్త):**



వసతి గృహ విద్యార్థులను కంటికి రెప్పలా సంరక్షించాలని తిరుమలాయపాలెం మండల ఎంపిడిఓ షేక్ సిలార్ సాహెబ్ అన్నారు. మండల కేంద్రంలోని సమీకృత గిరిజన బాలికల వసతి గృహాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహ ఆవరణలో కలియ తిరుగుతూ, గదులను, మరుగుదొడ్లు స్టోర్ రూం, వంట గదిని, వంట సామగ్రిని పరిశీలించారు. వసతి గృహ రికార్డులను, విద్యార్థుల, సిబ్బంది హాజర పట్టికలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విద్యార్థుల మొత్తం సంఖ్య, గైర్హాజరైన విద్యార్థుల సంఖ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు నడుస్తున్న సమయంలో విద్యార్థులు ఇంటికి ఎందుకు వెళ్లారని సంక్షేమాధికారిణి పూలన్ దేవి ని ప్రశ్నించారు. ఎవరైనా విద్యార్థులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారా అని ఆరా తీశారు. రికార్డుల నిర్వహణపై అసహనం వ్యక్తం చేస్తూ రికార్డులను ఇకనైనా సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న తరుణంలో వసతి గృహాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలు వ్యాపించకుండా చెత్తా చెదారం, మురుగు నిలువ లేకుండా శుభ్రం చేసి తప్పనిసరిగా బ్లీచింగ్ చేయించాలని చెప్పారు. ఎవరికైనా తలనొప్పి, జ్వరం వంటి లక్షణాలు ఉంటే తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చూపించి, తల్లితండ్రులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. తప్పనిసరిగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పోషకాలు లభించే తాజా కూరగాయలను మాత్రమే వంటలో ఉపయోగించాలని కోరారు. సిబ్బంది సైతం కచ్చితమైన సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుజాత, ఆఫీస్ సబార్డినేట్ వెంకటేష్, ఏఎన్ఎం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండతోగులో పాఠశాలను ప్రారంభించిన పిఓ, ఎమ్మెల్యేలు

**- ఐటిడిఎ ఆధ్వర్యంలో విద్యకి అధిక ప్రాధాన్యత**

**- ఐటిడిఎ పిఓ రాహుల్**



**అశ్వారావుపేట రూరల్, జూలై 30 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కొండతోగు గ్రామంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి భద్రాచలం ఐటిడిఎ పిఓ రాహుల్ అంగన్‌వాడీ పాఠశాలలో తాత్కాలికంగా జిపిఎస్ పాఠశాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ గిరిజన పిల్లలందరూ ధనవంతులైన కానీ, మధ్యతరగతి వారైనా కానీ, పేదవారిగా పుట్టిన మంచిగా చదువుకుంటేనే ఖచ్చితమైన ఉన్నత స్థానాన్ని పొందుతారని, చదువుకున్న విలువ అదని, గిరిజనుల పిల్లలను గుర్తించాం కాబట్టి ఐటీడీఏ తరఫున విద్యకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. పాఠశాలలు లేనిచోట పాఠశాలలు కట్టించడానికి ప్రయత్నిస్తున్నామని, టీచర్లు తక్కువ ఉండి పిల్లలు ఎక్కువగా ఉంటే టీచర్లను సర్దుబాటు చేస్తున్నామని అన్నారు. పాఠశాలలకు వచ్చే గిరిజన విద్యార్థులు ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలను శ్రద్ధగా అర్థం చేసుకొని చదువుకోవాలని, పాఠాలను బట్టి పట్టి చదువుకునే పద్ధతిని మానుకోవాలని, గిరిజన పిల్లలు నేర్చుకునేది అర్థం చేసుకోవడానికి చిన్నపిల్లలకు ఉద్దీపకం, పెద్దవారికి కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం ఐటీడీఏ పరిధిలో నడుస్తున్న అన్ని పాఠశాలలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. కొండతోగు గ్రామంలో దాదాపు 25 మంది గిరిజన పిల్లలు ఎంపీపీ స్కూలుకు వెళ్లి చదువుతున్నట్లు తెలిసిందని, కానీ ఆ పాఠశాల చాలా దూరంగా అడవి మార్గాన నడిచి వెళ్లి వాగు దాటాల్సిన పరిస్థితి ఉందని, వర్షాకాలంలో ఆ వాగు పొంగడం వలన పిల్లలకు ఏదైనా ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని గ్రామస్తులు తెలపడంతో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ తనకు చరవాణి ద్వారా తెలపడంతో కొండతోగు గ్రామంలో 23 మంది పిల్లలు ఉన్నందున వారికి విద్య వారి ఊరిలోనే ఇవ్వాలనే ఉద్దేశంతో తాత్కాలికంగా అంగన్‌వాడీ బిల్డింగులో ప్రారంభిస్తున్నామని, దానికి ఏమైనా చిన్న చిన్న మరమత్తులో ఉంటే త్వరితగతిన చేయిస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ కొండతోగు గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఈ గ్రామంలోని చిన్నారులు అడవి మార్గాన వాగు దాటి ఎంపీపీ పాఠశాలలో చదువుతున్నారని నా దృష్టికి రావడంతో ఐటీడీఏ పీవోను సంప్రదించడం జరిగిందని, కొత్త బిల్డింగ్ కట్టే వరకు ప్రస్తుతం ఈ పాఠశాలను అంగన్వాడీ సెంటర్లో ఏర్పాటు చేశామని పిల్లల యొక్క తల్లిదండ్రులు తప్పనిసరిగా మీ పిల్లలను ఈ పాఠశాలలకు పంపి బాగా చదివించుకొని వృద్ధిలోకి తెచ్చుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు ఉద్దీపకం వర్క్ బుక్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసిఎంఓ రమేష్, ఏటిడి ఓ చంద్రమోహన్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




# నేటి వ్యవసాయ, కార్మిక సంఘం పాలేరు డివిజన్ మహాసభను జయప్రదం చేయండి

**- వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ బాధ్యులు కేవి రామిరెడ్డి పిలుపు**



**నేలకొండపల్లి, జూలై 30 ప్రభాతవార్త :**

ఈనెల 31వ తేదీన బోదులబండ గ్రామం నందు జరుగునున్న వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ మహాసభను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ బాధ్యులు కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ మహాసభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ, పొన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు బండి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావు, పొన్నెగంటి సంగయ్య, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, వడ్లమూడి నాగేశ్వరరావు తదితరులు హాజరవుతారన్నారని ఆయన చెప్పారు. ఈ మహాసభలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ కూలీలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నేలకొండపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు దుగ్గి నరసింహారావు, పెదపాక మల్లేశ్వరరావు, సంఘం నాయకులు ఎడ్ల తిరుపతిరావు, యలమద్ది లెనిన్, గుడవర్తి వెంకటేశ్వరరావు, గురజాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

**- జై గౌడ్ ఉద్యమం జాతియ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ పిలుపు**

**నేలకొండపల్లి, జూలై 30 ప్రభాతవార్త:**



ఆగస్టు 10 వ తేదీన హైదరాబాద్ నగరం లోని రవీంద్రభారతి కళా ప్రాంగణం నందు నిర్వహించునున్న సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 375 వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ చైర్మన్, జై గౌడ్ ఉద్యమం జాతియ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి నందు సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 375 వ జయంతి వేడుకల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వట్టికూటి రామారావు గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు గ్రామాల నుండి పెద్ద ఎత్తున గౌడ్ సంఘం శ్రేణులు తరలి రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుండ్రాతి నారాయణ గౌడ్, రాష్ట్ర నాయకులు కొండా రాజేష్ గౌడ్, కాసాని నాగేశ్వరరావు గౌడ్, జిల్లా కార్యదర్శి జెర్రిపోతుల సత్యనారాయణ, పోలంపల్లి నాగేశ్వరరావు, అనంతు సత్యనారాయణ, కాసాని సతీష్, జెర్రిపోతుల అంజని, బోయినపల్లి శ్రీనివాసరావు, యడవల్లి హుస్సేన్ గౌడ్, మక్తాల నర్సింహారావు, మక్తాల రామక్రిష్ణ, గుండు శ్రీను, మేకపోతుల రోశయ్య, కట్టెకోల వెంకన్న, బండి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల భూ సేకరణ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు కేటాయించే లే ఔట్ అభివృద్ధి పనులు పూర్తిచేయాలి**

**రోప్ వే నిర్మాణానికి అవసరమైన స్థలం పర్యాటక శాఖకు బదిలీ చేయాలి**

**పలు అభివృద్ధి పనుల అంశాలపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్**



**ఖమ్మం, జూలై 30, ప్రభాతవార్త**

జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ స్పీడ్ అప్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారులు, ఖమ్మం ఖిల్లా రోప్ వే వంటి అభివృద్ధి పనుల భూ సేకరణ అంశాలపై బుధవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, అవసరమైన భూ సేకరణ తదితర అంశాలను అధికారులు వివరించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ వర్కింగ్ మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల్లో రైతులు అంగీకరించిన స్థలం, ప్రభుత్వ పట్టా భూముల్లో పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతుల పొలాలకు ప్రత్యామ్నాయంగా ప్లాట్ లను కేటాయిస్తున్నామని అన్నారు. రైతులకు అందించే లేఔట్ ప్లాట్ లలో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్ , విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతులకు లేఔట్ లో జరిగే అభివృద్ధి పనులు చూపించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు స్వచ్ఛందంగా అప్పగించేలా కృషి చేయాలని అన్నారు. లేఔట్ లో 10 మీటర్ల బ్రిడ్జి నిర్మాణం పనులకు డిజైన్ ఫైనల్ చేయాలని అన్నారు. హైదరాబాద్ లోని ప్రైవేట్ లేఔట్ తరహాలో మన లేఔట్ అభివృద్ధి చేయాలని, ఈ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో స్పష్టమైన గడువు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రోప్ వే నిర్మాణానికి అవసరమైన స్థలం సేకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులకు ప్రత్యామ్నా యంగా వైద్య కళాశాల సమీపంలో ప్లాట్ లను ఇస్తున్నామని, అక్కడే హై వే కూడా వస్తుందని, మంత్రి చేతుల మీదుగా పట్టాల పంపిణీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. పట్టాల పంపిణీ తరువాత వెంటనే పర్యాటక శాఖకు స్థలం బదలాయించాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జాతీయ రహదారుల ఎంట్రీ, ఎగ్జిట్, సర్వీస్ రోడ్ల నిర్మాణం జరగాలని అన్నారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, నేషనల్ హైవే మేనేజర్ దివ్య, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి

**- సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైం, జూలై 30 – ప్రభాతవార్త:**

జిల్లాలోని సుజాతనగర్ మండల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్ఐ ఉమ, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో ఆర్టిఐ అమలుపై రాష్ట్ర కమిషనర్ల పర్యటన

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, జూలై 30 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలు పరిస్థితిని సమీ క్షించేందుకు రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డి జిల్లా పర్యటన చేయ నున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు రోజుల పర్యటనలో భాగంగా జూలై 31 గురువారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు అన్ని శాఖల ప్రజా సమాచార అధికారులు, అప్పిలేట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని, అలాగే మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అప్పీలు దారులతో విచారణ కలెక్టర్ పేర్కొన్నారు. ఆగస్టు 1 శుక్రవారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు మరో విడత ఆర్టీఐ అప్పీల్ విచారణలు జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబడతాయని వివరించారు. ఈ సందర్భంగా, అన్ని శాఖల పి ఐ ఓ లు మరియు అప్పిలేట్ అధికారులు 6(1) కింద దాఖలైన ఆర్టీఐ దరఖాస్తుల రసీదులు, ప్రశ్నలు, సమాధానాలు, అవసరమైన పాయింట్‌వారీ కౌంటర్ సమాచారంతో విచారణలకు తప్పకుండా హాజరుకావలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. అన్ని విభాగాల పి ఐ ఓలు. ఏ ఏ లు ఇంటరాక్షన్ సెషన్‌కు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. సమాచార హక్కు చట్టం అమలులో పారదర్శకత పెంపొందించడంలో భాగంగా, ప్రతి కార్యాలయంలో ఆర్టీఐ బోర్డులను మార్గదర్శకాల ప్రకారం నవీకరించి, ప్రదర్శించాలనీ, ఇందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



## గ్రంథాలయంలో వైఫై సేవలు

**కొత్తగూడెం టౌన్, జూలై 30 – ప్రభాతవార్త:**

స్థానిక నూతన గ్రంథాలయంలో వైఫై సేవలు అందుబాటులోకి వచ్చాయి. పోటీ పరీక్షలకు సిద్ధపడే వారు, పాఠకుల కోసం ఈ వైఫై సేవలను గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు బుధవారం సమకూర్చారు. వైఫై సదుపాయం లేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో విద్యార్థులు పాఠకులు చైర్మన్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన గ్రంథాలయం పై ఆధారపడి చదువుకునే వారి కోసం అప్పటికప్పుడే వైఫై సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. సమస్యను చెప్పగానే సహృదయంతో అర్థం చేసుకొని వైఫై సౌకర్యాన్ని కల్పించిన చైర్మన్ వీరబాబుకు గ్రంథ పాలకురాలు జి మణిమృదుల విద్యార్థినీ విద్యార్థులతో పాటు పాఠకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పుట్టిన గడ్డపై ప్రేమతో...

**నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో కంపెనీ స్థాపన**

**గౌస్ కృషిని అభినందనల వెల్లువ**

**ఏదులాపురం మున్సిపాలిటీ, జులై 25, ప్రభాతవార్త**



తాను పుట్టి పెరిగిన ప్రాంతానికి చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో కంపెనీని స్థాపించి ఆ కంపెనీతో పాటు ఇతర కంపెనీలలలో సైతం ఉద్యోగ, ఉపాధి అ కల్పిస్తున్న షేక్ గౌస్ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్కు చెందిన షేక్ గౌస్ బిటెక్ పూర్తి చేసి ప్లానెట్ హైర్ సర్వస్ లిమిడెడ్ కంపెనీని స్థాపించారు. హైడ్రో కేంద్రంగా నడుస్తున్న ఈ కంపెనీలో ఇప్పటికే వందల మంది ఉద్యోగాలు చేస్తూ వారి కుటుంబాలకు భరోసాగా నిలుస్తున్నారు. స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. పదవతరగతి, ఇంటర్, డిగ్రీ, బిటెక్, ఎంటెక్, ఐటీఐ, నర్సింగ్తో పాటు వివిధ రకాల, టెక్నికల్ కోర్సులతో పాటు సాధారణ చదివిన వారికి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. తాను జన్మించిన ప్రాంతంపై ఉన్న మక్కువతో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి కోసం ఉద్యోగాలు కల్పిస్తానని గౌస్ అంటున్నారు.. చొరవ, కృషికి ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తూ గౌస్ను అభినందిస్తున్నారు.

## మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**పాల్వంచ, జూలై 30 – ప్రభాతవార్త:**

పాల్వంచ మండలం తోగ్గూడెం మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించి ప్రతి ఇంటికి నాణ్యమైన తాగునీరు చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ప్లాంట్ లో గ్రిడ్ నుండి నీటి ప్రవాహం, నీటి నిల్వ సామర్థ్యం, రోజువారి మండల డిమాండ్, గ్రామాల వారిగా నీటి సరఫరా స్థితిగతులను తదితర అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్లో వివిధ దశల్లో అమలవుతున్న నీటి శుద్ధి ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ప్రతి దశలో చేపడుతున్న పరీక్షలు, శుద్ధీకరణ పద్ధతులు మరియు ల్యాబ్ పరీక్షల ప్రమాణాలను గురించి అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ నిర్వహణలో ఉన్న సాంకేతిక పరికరాలు, ఫిల్టర్ల పనితీరు మరియు కెమికల్ డోసింగ్ గురించి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... వర్షాకాలంలో నీటి కాలుష్యం పెరుగుతుందని దానికి అనుగుణంగా, నీటి శుద్ధి పరీక్షలు నిర్వహించి పరిశుభ్రమైన నీరు సరఫరా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. వాటర్ ఫిల్టర్ బెడ్ భవనం పైన సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని దానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వాటర్ ప్లాంట్ ఆవరణంలో ఖాళీ ప్రదేశం అధికంగా ఉన్నందువలన ఆదాయాన్ని చేకూర్చే మొక్కలను నాటాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ నలిని, పాల్వంచ తాసిల్దార్ ధారా ప్రసాద్, మిషన్ భగీరథ గ్రిడ్ డి ఈ సాయి, ఏఈ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.